DD9 TGTEL/26/A2635
వాస్తవాలు పలుకు
వార
తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | సంపుటి: 06 | సంచిక: 118 | 07-09-2026 | సోమవారం | పేజీలు: 10 | వెల: 3/-

అడవిని కొల్లగొడుతున్న మట్టి తవ్వకాలు..!


5


2

కాంగ్రెస్ మాట విని తప్పుడు కేసులు పెడితే వదిలే ప్రసక్తే లేదు..

- బీఆర్ఎస్ పాలనలో పోలీసులు పారదర్శకంగా విధులు నిర్వహించారన్న పువ్వాడ
- కాంగ్రెస్ నేతలకు అనుకూలంగా పనిచేస్తున్న అధికారుల జాబితా తమ వద్ద ఉందని వెల్లడి
- బీఆర్ఎస్ శ్రేణులను వేధిస్తే మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరిక

బహుజన తెలంగాణ సాధనే మా లక్ష్యం

- కొడంగల్ కేంద్రంగా కాంగ్రెస్‌పై పాంచజన్య శంఖారావం
- ఈనెల 23న కోస్గిలో పాంచజన్య సంకల్ప సభ
- సభ పోస్టర్‌ను ఆవిష్కరించిన తెలంగాణ రక్షణ సేన అధినేత కవిత
- రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందని విమర్శ
- ఆరు గ్యారంటీల్లో సగం కూడా ఎందుకు అమలు కాలేదని ప్రశ్న
- అధికారంలోకి వస్తే ఉచిత విద్య, వైద్యం అందిస్తామని హామీ
- బహుజన తెలంగాణ సాధనే తమ ప్రధాన లక్ష్యమని వెల్లడి
- బీజేపీ కొడంగల్ ఇన్‌చార్జి ప్రభాకర్ కులకర్ణి పార్టీలో చేరిక
- *కులకర్ణితో పాటు అనుచరులకు కండువాలు కప్పిన కవిత
- *బహుజన తెలంగాణ కోసం పనిచేస్తానన్న ప్రభాకర్ కులకర్ణి


2


2

రాష్ట్రవ్యాప్తంగా 369 పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు.. టెండర్లు

- ఈవీ ఛార్జింగ్ మౌలిక వసతుల విస్తరణకు టీజీ రెడ్కో చర్యలు
- 369 స్టేషన్ల ఏర్పాటు, నిర్వహణకు ప్రైవేట్ ఆపరేటర్లకు అవకాశంv
- హైదరాబాద్ పరిధిలో 200 ఛార్జింగ్ స్టేషన్ల అభివృద్ధి
- గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి ప్రాంతాలకు విస్తరణ
- 200 స్టేషన్లను ఆరు క్లస్టర్లుగా అభివృద్ధి చేయనున్న రెడ్కో
- వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్‌ల్లో 169 స్టేషన్లు
- పెరుగుతున్న ఈవీ మార్కెట్‌కు అనుగుణంగా మౌలిక వసతుల విస్తరణ
- ఛార్జింగ్ టారిఫ్ యూనిట్‌కు రూ.13గా నిర్ణయం
- సెప్టెంబర్ 7న రెండు ప్రీ-బిడ్ సమావేశాల నిర్వహణ
- సెప్టెంబర్ 8 నుంచి 22 వరకు బిడ్ల సమర్పణకు అవకాశం

హైదరాబాద్, (డీడీ9 వార్త):

రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని మరింత వేగవంతం చేయడంతో పాటు పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ మౌలిక వసతులను భారీగా విస్తరించేందుకు తెలంగాణ పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (టీజీ రెడ్కో) కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 369 పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు, నిర్వహణ, అప్‌గ్రేడేషన్, వాణిజ్య నిర్వహణ కోసం ప్రైవేట్ ఛార్జ్ పాయింట్ ఆపరేటర్ల (సీపీఓలు) నుంచి టెండర్లు ఆహ్వానించింది.

రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల సంఖ్య క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో వాటికి అనుగుణంగా పబ్లిక్ ఛార్జింగ్ సదుపాయాలను విస్తరించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. పెరుగుతున్న ఈవీ మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రైవేట్ రంగం మిగతా 2లో..



అసెంబ్లీకి అందరూ రావాలి

- బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం
- అసెంబ్లీ, మండలి చర్చల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సూచన
- శాసనసభ సమావేశాలను ఎవరూ లైట్‌గా తీసుకోవద్దని హెచ్చరిక
- స్పీకర్ వైఖరిపై బీఆర్ఎస్ఎల్పీలో చర్చించాలని సూచన
- అసెంబ్లీ సమావేశాలను 15 నుంచి 20 రోజులు నిర్వహించాలని డిమాండ్
- బీఏసీ సమావేశంలో ఈ అంశంపై పట్టుబట్టాలని గులాబీ నేతలకు ఆదేశం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు కోపంగా ఉన్నారని కేసీఆర్ వ్యాఖ్య
- త్వరలో రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తానని బీఆర్ఎస్ అధినేత ప్రకటన
- వచ్చే ఎన్నికల్లో వందశాతం అధికారంలోకి వస్తామని ధీమా
- నదీ జలాల వాటాల కోసం అవసరమైతే యుద్ధమేనని స్పష్టీకరణ

హైదరాబాద్, (డీడీ9 వార్త):

అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ తప్పనిసరిగా హాజరై ప్రతి చర్చలో చురుకుగా పాల్గొనాలని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు దిశానిర్దేశం చేశారు. ఎవరూ అసెంబ్లీ సమావేశాలను తేలిగ్గా తీసుకోవద్దని సూచించారు. ఆదివారం ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ శాసనసభా పక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ, శాసనమండలిలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఆయన చర్చించారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజా సమస్యలపై అసెంబ్లీ, మండలిలో జరిగే చర్చల్లో బీఆర్ఎస్ సభ్యులు పూర్తి స్థాయిలో పాల్గొనాలని కేసీఆర్ సూచించారు. ప్రతిపక్షంగా పార్టీ సభ్యుల మిగతా 2 లో..

అసెంబ్లీకి వస్తే కేసీఆర్‌కు సమాధానం చెప్తాం

రోడ్లపై మాట్లాడటం కాదు.. సభకు వచ్చి ప్రశ్నించాలి

- పదేళ్లు సీఎంగా పనిచేసిన అనుభవాన్ని పంచుకోవాలి
- కాంగ్రెస్ ప్రభుత్వం జవాబుదారీతనంతో పనిచేస్తోంది
- విపక్షాల సోషల్ మీడియా విషప్రచారాన్ని తిప్పికొట్టాలి
- పేదల ఇళ్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
- రెండున్నరేళ్లలో రైతుల ఖాతాల్లో రూ.1.60 లక్షల కోట్లు జమ చేశాం
- ఎన్నికల నాటికి ఆరు గ్యారంటీలను సంపూర్ణంగా చేస్తామని ప్రకటించారు
- రూ.8 లక్షల కోట్ల అప్పుతో రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పగించారు
- అప్పులు చెల్లిస్తూనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం
- వైఖరి మార్చుకోకపోతే మరో పదేళ్లు రోడ్లపైనే ఉంటారు
- ఐటీపరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు

సిద్దిపేట, (డీడీ9 వార్త):

భారత రాష్ట్ర సమితి నేతలతో రోడ్లపై మాట్లాడించడం కాదని.. వారు అసెంబ్లీకి వస్తే అక్కడే సమాధానం చెబుతామని తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. పదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి తన అనుభవాన్ని పంచుకోవాలని సూచించారు. ఇందిరాపార్క్ వద్ద పీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్‌తో పాటు కాంగ్రెస్ ముఖ్యనేతలు జగ్గారెడ్డి, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం జవాబుదారీతనంతో పనిచేస్తోందన్నారు. విపక్షాలు సోషల్ మీడియాలో చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆర్టీసీ బస్సుల్లో కాంగ్రెస్ మిగతా 2 లో..

కొత్త ప్రపంచ పటానికి మద్దతు


- ఈక్వల్ ఏరియా మ్యాప్ వినియోగానికి భారత్ మద్దతు
- ఐరాస తీర్మానానికి అనుకూలంగా ఓటు వేసిన భారత్
- పటంలో వైశాల్యాలను కచ్చితంగా చూపించడానికే మద్దతు
- సరిహద్దుల చిత్రణలో మార్పులకు ఆమోదం లేదని స్పష్టీకరణ
- వివాదాస్పద భూభాగాల విషయంలో భారత వైఖరి స్పష్టం
- జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌ను అధికారిక పటం ప్రకారమే చూపాలని వెల్లడి
- తప్పుదారి పట్టించే చిత్రీకరణలను అంగీకరించబోమన్న జయస్‌వాల్
- సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతపై రాజీ లేదని స్పష్టీకరణ
- కొత్త పటంలో భారత్, ఆఫ్రికాలు పెద్దగా కనిపించే అవకాశం
- 16వ శతాబ్దపు మర్కేటర్ పటానికి కాలం చెల్లినట్లేనని వెల్లడి

హైదరాబాద్, (డీడీ9 వార్త):

వివిధ దేశాలు, ఖండాల వాస్తవ వైశాల్యాన్ని మరింత కచ్చితంగా చూపించే 'ఈక్వల్ ఏరియా మ్యాప్' వినియోగంపై ఐక్యరాజ్య సమితి చేసిన తీర్మానానికి భారత్ మద్దతు తెలిపింది. అయితే ఈ మద్దతును ప్రపంచ పటంలో రాజకీయ ఉద్దేశాలతో నిర్దిష్ట మార్పులు చేయడానికి, అంతర్జాతీయ సరిహద్దులను మార్చి చూపించడానికి ఇచ్చిన ఆమోదంగా భావించరాదని భారత్ స్పష్టం చేసింది.


కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జయస్‌వాల్ మాట్లాడుతూ.. ఐరాస తీర్మానానికి భారత్ అనుకూలంగా ఓటు వేసిందని తెలిపారు. ఓటు వేసిన కారణాలను కూడా భారత్ మిగతా 2లో..

సరిహద్దుల మార్పులను అంగీకరించం: భారత్




ఢిల్లీలో కుప్పకూలిన నాలుగంతస్తుల భవనం

- సౌత్ క్యాంపస్ సమీపంలో ఘటన.. రంగంలోకి రెస్క్యూ టీమ్
- సత్య నికేతన్ నైరుతి ప్రాంతంలో భవనం కూలిన ఘటన
- శిథిలాల కింద చిక్కుకున్న ఇద్దరి వ్యక్తుల రక్షణ
- పీజీగా సేవలందిస్తున్న భవనం కూలిపోయినట్లు అధికారుల వెల్లడి
- భవనంలో సుమారు 50 మంది విద్యార్థులు ఉన్నట్లు సమాచారం
- సెలవు రోజు కావడంతో పీజీలోనే విద్యార్థులు ఉన్నట్లు వెల్లడి
- 12 ఫైరింజన్లతో సహాయక చర్యలు చేపట్టిన అధికారులు


2

కేసీఆర్ ప్రతిపక్ష నేత హోదాకు న్యాయం చేయాలి

- అసెంబ్లీకి రాకపోతే పదవిని మరొకరికి అప్పగించాలని సూచన
- ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని కేసీఆర్‌పై టీపీసీసీ చీఫ్ విమర్శలు
- ప్రజా తీర్పును అపహాస్యం చేయొద్దని మహేశ్‌కుమార్‌గౌడ్ హితవు
- ఎమ్మెల్యే పదవికి కేసీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్
- ఇందిరాపార్క్ వద్ద పీసీసీ ఆధ్వర్యంలో మహాధర్నా
- తెలంగాణ కోసం నీళ్లు, నిధులు, నియామకాలే లక్ష్యమని వ్యాఖ్య
- ప్రత్యేక రాష్ట్ర ప్రయోజనాలు కేసీఆర్ కుటుంబానికే దక్కాయని ఆరోపణ
- కేటీఆర్‌కు చదువుతో పాటు సంస్కారం అవసరమని వ్యాఖ్య
- ప్రతి నియోజకవర్గానికి 2,500 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు
- సంక్షేమంతో పాటు విద్య, వైద్య రంగాల బలోపేతానికి చర్యలు


2

పెళ్లి పేరుతో మోసం..

- ఫోక్ డ్యాన్సర్ మాధురి రాథోడ్ ఆత్మహత్యాయత్నం
- ఉరివేసుకునేందుకు ప్రయత్నించిన మాధురి
- గది తలుపులు పగులగొట్టి కుటుంబసభ్యుల రక్షణ
- ఆస్పత్రిలో మాధురికి కొనసాగుతున్న చికిత్స
- పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేశాడని ఆరోపణ
- ఫోక్ డ్యాన్సర్ ఈశ్వర్‌సాయిపై మాధురి ఆరోపణలు
- మోసంపై ఇప్పటికే ఫిర్యాదు చేసినట్లు వెల్లడి
- ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని ఆవేదన
- మనస్తాపంతో ఆత్మహత్యకు యత్నం
- ఆలస్యంగా వెలుగులోకి ఘటన
- ఈశ్వర్‌సాయిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్





హైదరాబాద్, (డీడీ9 వార్త):

ఫోక్ డ్యాన్సర్ మాధురి రాథోడ్ ఆత్మహత్యకు యత్నించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఫ్యాన్‌కు ఉరివేసుకునేందుకు ఆమె ప్రయత్నించగా.. కుటుంబసభ్యులు గమనించి గది తలుపులు పగులగొట్టి ఆమెను కాపాడినట్లు సమాచారం. అనంతరం మాధురిని ఆస్పత్రికి తరలించగా.. ప్రస్తుతం చికిత్స పొందుతున్నట్లు తెలుస్తోంది. పెళ్లి చేసుకుంటానని చెప్పి ఫోక్ డ్యాన్సర్ ఈశ్వర్‌సాయి తనను మోసం చేశాడని మాధురి రాథోడ్ ఆరోపిస్తోంది. ఈ విషయంపై ఇప్పటికే ఫిర్యాదు చేసినప్పటికీ అతడిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆమె మిగతా 2లో..

అసెంబ్లీకి అందరూ రావాలి

మొదటిపేజీ తరువాయి

పాత్ర కీలకమని, సమావేశాలకు గైర్హాజరు కాకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించారు.

స్పీకర్ వైఖరిపై చర్చ

అసెంబ్లీ స్పీకర్ వైఖరిపై బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో చర్చించాలని కేసీఆర్ సూచించారు. శాసనసభ సమావేశాలను 15 నుంచి 20 రోజులపాటు నిర్వహించేలా బీఏసీ సమావేశంలో పట్టుబట్టాలని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చించేందుకు తగినన్ని రోజులు సభ నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

త్వరలో రాష్ట్రవ్యాప్తంగా పర్యటన

కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేసీఆర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు మోసపోయారని అన్నారు. ప్రస్తుతం ప్రజలకు ఎవరు ఏంటో అర్థమైందని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేపడతానని బీఆర్ఎస్ అధినేత తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ వందశాతం అధికారంలోకి వస్తుందని కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సర్వభ్రష్ట ప్రభుత్వంగా మారిందని విమర్శించారు. ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు.

నదీ జలాల వాటాలపై కీలక వ్యాఖ్యలు

నదీ జలాల వాటాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైతే యుద్ధం చేయాల్సి వచ్చినా వెనుకాడబోమని కేసీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్రానికి దక్కాల్సిన నీటి వాటాల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని పార్టీ నేతలకు ఆయన సూచించినట్లు సమాచారం.

కాంగ్రెస్ మాట విని తప్పుడు కేసులు పెడితే

వదిలే ప్రసక్తే లేదు..

- **బీఆర్ఎస్ పాలనలో పోలీసులు పారదర్శకంగా విధులు నిర్వహించారన్న పువ్వాడ**
- **కాంగ్రెస్ నేతలకు అనుకూలంగా పనిచేస్తున్న అధికారుల జాబితా తమ వద్ద ఉందని వెల్లడి**
- **బీఆర్ఎస్ శ్రేణులను వేధిస్తే మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరిక**

హైదరాబాద్, (డీడీ9వార్త):

అధికార కాంగ్రెస్ నేతల ఒత్తిళ్లకు లొంగిపోయి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తే చూస్తూ ఊరుకోబోమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత పువ్వాడ అజయ్ కుమార్ పోలీసు యంత్రాంగాన్ని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడులో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ హయాంలో 'ఫ్రెండ్లీ పోలీసింగ్'తో పారదర్శకంగా విధులు నిర్వహించిన వ్యవస్థను, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తమ స్వార్థ రాజకీయాల కోసం హింసను ప్రోత్సహించేలా వాడుకుంటోందని తీవ్రంగా ధ్వజమెత్తారు. తెలంగాణలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేసిన పువ్వాడ... అధికార పార్టీ నేతల సైగలకు అనుగుణంగా తప్పుడు పనులు చేస్తున్న పోలీసు అధికారుల జాబితా తమ దగ్గర సిద్ధంగా ఉందన్నారు. చట్టాన్ని పక్కనపెట్టి బీఆర్ఎస్ శ్రేణులను వేధిస్తున్న ప్రతీ ఒక్కరికీ భవిష్యత్తులో వడ్డీతో సహా చెల్లిస్తామని ఘాటుగా హెచ్చరించారు. పోలీసులు ఇకనైనా ఏకపక్ష వైఖరిని విడనాడి, నిష్పాక్షికంగా చట్టపరిధిలో పనిచేయాలని సూచించారు.

కేసీఆర్ ప్రతిపక్ష నేత హోదాకు న్యాయం చేయాలి

- **అసెంబ్లీకి రాకపోతే పదవిని మరొకరికి అప్పగించాలని సూచన**
- **ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని కేసీఆర్‌పై టీపీసీసీ చీఫ్ విమర్శలు**
- **ప్రజా తీర్పును అపహాస్యం చేయొద్దని మహేశ్‌కుమార్‌గౌడ్ హితవు**
- **ఎమ్మెల్యే పదవికి కేసీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్**
- **ఇందిరాపార్క్ వద్ద పీసీసీ ఆధ్వర్యంలో మహాధర్నా**
- **తెలంగాణ కోసం నీళ్లు, నిధులు, నియామకాలే లక్ష్యమని వ్యాఖ్య**
- **ప్రత్యేక రాష్ట్ర ప్రయోజనాలు కేసీఆర్ కుటుంబానికే దక్కాయని ఆరోపణ**
- **కేటీఆర్‌కు చదువుతో పాటు సంస్కారం అవసరమని వ్యాఖ్య**
- **ప్రతి నియోజకవర్గానికి 2,500 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు**
- **సంక్షేమంతో పాటు విద్య, వైద్య రంగాల బలోపేతానికి చర్యలు**

హైదరాబాద్, (డీడీ9వార్త):

ప్రజలు ఇచ్చిన ప్రతిపక్ష నేత హోదాకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ న్యాయం చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని సూచించారు. అసెంబ్లీకి రాకుండా ఫామ్‌హౌస్‌కే పరిమితం కావడం సరికాదని విమర్శించారు. ఇందిరాపార్క్ వద్ద పీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలో ఆయన మాట్లాడారు. ప్రజలే ప్రస్తుతం ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నారని మహేశ్‌కుమార్‌గౌడ్ వ్యాఖ్యానించారు. కేసీఆర్ మాత్రం ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని విమర్శించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును అపహాస్యం చేయొద్దని హితవు పలికారు. అసెంబ్లీకి హాజరు కావడం సాధ్యం కాకపోతే ప్రతిపక్ష నేత పదవిని మరొకరికి అప్పగించాలని సూచించారు. ఎమ్మెల్యే పదవికి కేసీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్ కుటుంబానికే ప్రయోజనాలు


తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రజలు నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరాటం చేశారని మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత వాటి ప్రయోజనాలు కేవలం కేసీఆర్ కుటుంబానికే దక్కాయని ఆరోపించారు. ఉన్నత చదువులు చదివితే సరిపోదని.. సంస్కారం కూడా ఉండాలని కేటీఆర్ గ్రహించాలని వ్యాఖ్యానించారు.

ఉద్యమకారుల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తోందని మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి కృషితో హైదరాబాద్ రూపురేఖలు మారుతున్నాయని అన్నారు. నగరానికి అనుబంధంగా ఫ్యూచర్‌సిటీ మరో గొప్ప నగరంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు.

ప్రతి నియోజకవర్గానికి 2,500 ఇందిరమ్మ ఇళ్లు

పేదలు సొంతిల్లు నిర్మించుకోవాలనే కల పదేళ్లపాటు నెరవేరలేదని మహేశ్‌కుమార్‌గౌడ్ విమర్శించారు. ప్రస్తుతం ప్రతి నియోజకవర్గానికి 2,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికీ ఇల్లు నిర్మించి ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

రాష్ట్రానికి ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని మహేశ్‌కుమార్‌గౌడ్ చెప్పారు. ప్రభుత్వ విద్య, వైద్య రంగాలను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



అసెంబ్లీకి వస్తే కేసీఆర్‌కు సమాధానం చెప్తాం

మొదటిపేజీ తరువాయి

కార్యకర్తలకు మాత్రమే ఉచిత ప్రయాణం కల్పిస్తున్నారా అని ప్రశ్నించారు. పేదల ఇళ్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై శ్రీధర్‌బాబు విమర్శలు చేశారు. పేదలకు రేషన్ కార్డులు కూడా ఇవ్వకుండా పదేళ్లపాటు దౌర్భాగ్య పాలన సాగిందని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలకు రేషన్ కార్డులు రాలేదా.. వారు సన్నబియ్యం తీసుకోవడం లేదా అని ప్రశ్నించారు.

రైతుల ఖాతాల్లోకి రెండున్నరేళ్లలోనే రూ.1.60 లక్షల కోట్లు జమ చేశామని శ్రీధర్‌బాబు తెలిపారు. వచ్చే ఎన్నికలకు వెళ్లేలోపు ఆరు గ్యారంటీలను సంపూర్ణంగా అమలు చేస్తామని చెప్పారు. రూ.8 లక్షల కోట్ల అప్పుతో ఉన్న రాష్ట్రాన్ని కేసీఆర్ తమకు అప్పగించారని ఆరోపించారు. ఆ అప్పులకు అసలు, వడ్డీ చెల్లిస్తూనే సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు.

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్కసారి కూడా గ్రేడ్ 1 నియామకాలు జరగలేదని శ్రీధర్‌బాబు విమర్శించారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకత్వం తన వైఖరిని మార్చుకోవాలని సూచించారు. లేదంటే మరో పదేళ్లు కూడా ఆ పార్టీ నేతలు రోడ్లపైనే ఉండాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు.



బహుజన తెలంగాణ సాధనే మా లక్ష్యం

- **తెలంగాణ రక్షణసేన అధ్యక్షురాలు కవిత**
- **కొడంగల్ కేంద్రంగా కాంగ్రెస్‌పై పాంచజన్య శంఖారావం**
- **ఈనెల 23న కోస్గిలో పాంచజన్య సంకల్ప సభ**
- **సభ పోస్టర్‌ను ఆవిష్కరించిన తెలంగాణ రక్షణ సేన అధినేత కవిత**
- **రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందని విమర్శ**
- **ఆరు గ్యారంటీల్లో సగం కూడా ఎందుకు అమలు కాలేదని ప్రశ్న**
- **అధికారంలోకి వస్తే ఉచిత విద్య, వైద్యం అందిస్తామని హామీ**
- **బహుజన తెలంగాణ సాధనే తమ ప్రధాన లక్ష్యమని వెల్లడి**
- **బీజేపీ కొడంగల్ ఇన్‌చార్జి ప్రభాకర్ కులకర్ణి పార్టీలో చేరిక**
- **కులకర్ణితో పాటు అనుచరులకు కండువాలు కప్పిన కవిత**
- **బహుజన తెలంగాణ కోసం పనిచేస్తానన్న ప్రభాకర్ కులకర్ణి**

హైదరాబాద్, (డీడీ9వార్త):

తెలంగాణ రక్షణ సేన అధినేత కవిత కొడంగల్‌పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. కొడంగల్ కేంద్రంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై పాంచజన్య శంఖారావం చేపడుతున్నట్లు ప్రకటించారు. ఈనెల 23న కోస్గిలో పాంచజన్య సంకల్ప సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో ఆదివారం ఈ సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని కవిత విమర్శించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో సగం కూడా ఎందుకు అమలు కాలేదని ఆమె ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే ఉచిత విద్య, ఉచిత వైద్యం అందిస్తామని కవిత హామీ ఇచ్చారు. బహుజన తెలంగాణ సాధనే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో బహుజనులకు న్యాయం జరిగేలా తమ పార్టీ పనిచేస్తుందని పేర్కొన్నారు.

ఇదిలా ఉండగా.. తెలంగాణ రక్షణ సేనలో బీజేపీ కొడంగల్ ఇన్‌చార్జి ప్రభాకర్ కులకర్ణి చేరారు. కులకర్ణితో పాటు ఆయన అనుచరులకు కవిత కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ రక్షణ సేన అధినేత కవిత నాయకత్వంలో బహుజన తెలంగాణ కోసం పనిచేస్తానని ఈ సందర్భంగా ప్రభాకర్ కులకర్ణి తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా 369 పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు.. టెండర్లు

మొదటిపేజీ తరువాయి

ఈ అవకాశాలను అందిపుచ్చుకునేలా ఈవీ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని టీజీ రెడ్కో వీసీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ తెలిపారు.

హైదరాబాద్‌లో 200 ఛార్జింగ్ స్టేషన్లు

హైదరాబాద్ పరిధిలోని గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి ప్రాంతాల్లో రెడ్కో ఏర్పాటు చేసిన 200 పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ఆరు క్లస్టర్లుగా అభివృద్ధి చేయనున్నట్లు ముషారఫ్ అలీ ఫారూఖీ తెలిపారు. ఎంపికైన ప్రైవేట్ సీపీఓలు ఈ స్టేషన్ల ఆపరేషన్, మెయింటెనెన్స్, అప్‌గ్రేడేషన్, వాణిజ్య నిర్వహణ బాధ్యతలను చేపడతారు.

ఈ ప్రాజెక్టుకు సంబంధించిన కాంట్రాక్ట్ కాలం 10 సంవత్సరాలు ఉంటుందని ఆయన తెలిపారు. దీంతో ఛార్జింగ్ స్టేషన్ల నిర్వహణతో పాటు అవసరమైన అప్‌గ్రేడేషన్ కూడా దీర్ఘకాలికంగా చేపట్టేందుకు అవకాశం ఉంటుంది.

ఐదు ఉమ్మడి జిల్లాల్లో 169 స్టేషన్లు

టీజీఎస్పీడీసీఎల్ పరిధిలోని వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల్లోని 16 ప్రాంతాల్లో 169 పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని టీజీ రెడ్కో భావిస్తోంది. రాష్ట్ర రాజధానికే పరిమితం కాకుండా ఇతర ప్రాంతాల్లోనూ ఛార్జింగ్ సదుపాయాలను విస్తరించేందుకు ఈ ప్రాజెక్టును చేపడుతోంది.

రాష్ట్రంలో ఈవీ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఛార్జింగ్ మౌలిక వసతుల అందుబాటు కీలకంగా మారుతోంది. ఈ నేపథ్యంలో నగర ప్రాంతాలతో పాటు ఇతర ప్రధాన ప్రాంతాల్లోనూ ఛార్జింగ్ సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలని రెడ్కో చర్యలు చేపట్టింది.


యూనిట్‌కు రూ.13 ఛార్జింగ్ టారిఫ్

రెండు ప్రాజెక్టుల్లోనూ వినియోగదారులకు ఈవీ ఛార్జింగ్ టారిఫ్‌ను యూనిట్‌కు రూ.13గా (జీఎస్టీ అదనం) నిర్ణయించినట్లు ముషారఫ్ అలీ ఫారూఖీ తెలిపారు. కాంట్రాక్ట్ కాలం మొత్తం ఇదే టారిఫ్ అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు.

169 ఛార్జింగ్ స్టేషన్ల ప్రాజెక్టుకు సెప్టెంబర్ 7న ఉదయం 11.30 గంటలకు, 200 ఛార్జింగ్ స్టేషన్ల ప్రాజెక్టుకు అదే రోజు ఉదయం 11 గంటలకు ప్రీబిడ్ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

సెప్టెంబర్ 22తో బిడ్ల గడువు

రెండు ప్రాజెక్టులకు సంబంధించిన బిడ్ల సమర్పణ ప్రక్రియ సెప్టెంబర్ 8 నుంచి ప్రారంభమై సెప్టెంబర్ 22న ముగుస్తుంది. ఆసక్తి ఉన్న ప్రైవేట్ ఛార్జ్ పాయింట్ ఆపరేటర్లు తెలంగాణ ఈప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ ద్వారా తమ బిడ్లను సమర్పించాలని టీజీ రెడ్కో సూచించింది.



కొత్త ప్రపంచ పటానికి మద్దతు

మొదటిపేజీ తరువాయి

స్పష్టంగా వివరించిందని చెప్పారు. అయితే ఈ మద్దతు అంతర్జాతీయ సరిహద్దులు, వివాదాస్పద భూభాగాలు, ప్రదేశాల పేర్ల విషయంలో రాజకీయ ఉద్దేశాలతో మార్పులు చేసిన పటాలకు వర్తించదని పేర్కొన్నారు.

అధికారిక పటం ప్రకారమే చూపించాలి

జమ్మూ కశ్మీర్, లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతాలతో సహా భారత సార్వభౌమ భూభాగాలను దేశ అధికారిక పటం ప్రకారమే కొత్త ప్రపంచ పటంలో చూపించాలని జయస్వాల్ స్పష్టం చేశారు. అందుకు విరుద్ధంగా తప్పుదారి పట్టించే విధంగా భూభాగాలను చిత్రీకరించడం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. భారత్ సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రత విషయంలో తన వైఖరి ఎప్పుడూ స్పష్టంగానే ఉంటుందని జయస్వాల్ పేర్కొన్నారు. ఈ అంశాల్లో ఎలాంటి రాజీకి అవకాశం లేదని తేల్చిచెప్పారు.

కొత్త ప్రపంచ పటం

దేశాలు, ఖండాల వైశాల్యాన్ని వాస్తవానికి దగ్గరగా చూపించే 'ఈక్వల్ ఏరియా మ్యాప్'తో ప్రపంచ పటంలో కొన్ని దృశ్య మార్పులు కనిపించనున్నాయి. ప్రస్తుతం విస్తృతంగా ఉపయోగిస్తున్న మర్కేటర్ ప్రపంచ పటంలో భూమధ్యరేఖకు దూరంగా ఉన్న ప్రాంతాలు వాస్తవ వైశాల్యానికి మించి పెద్దగా కనిపిస్తాయి. కొత్త పద్ధతిలో ఆయా ప్రాంతాల వైశాల్యాలను మరింత కచ్చితంగా ప్రతిబింబించేలా పటాన్ని రూపొందిస్తారు.

ఈ కొత్త పటంలో భారత్, ఆఫ్రికా ఖండాలు ప్రస్తుతం కనిపించే దానికంటే పెద్దగా కనిపించే అవకాశం ఉంది. అదే సమయంలో అమెరికా కొంత చిన్నదిగా కనిపిస్తుంది. అయితే ఇవి పటంలో కనిపించే మార్పులు మాత్రమేనని, ఆయా దేశాల వాస్తవ భౌగోళిక సరిహద్దుల్లో ఎలాంటి మార్పు ఉండదని స్పష్టం చేశారు.

నౌకాయానం కోసం 16వ శతాబ్దంలో రూపొందించిన మర్కేటర్ పటం ఇప్పటి అవసరాలకు అనుగుణంగా లేదని ఐరాస అభిప్రాయపడింది. ప్రపంచంలోని దేశాలు, ఖండాల వైశాల్యాలను మరింత కచ్చితంగా ప్రతిబింబించే పటాన్ని ప్రామాణికంగా ఉపయోగించేందుకు కొత్త తీర్మానం తీసుకొచ్చింది. అయితే ఈ పటానికి భారత్ తెలిపిన మద్దతు కేవలం వైశాల్యాల కచ్చితమైన చిత్రణకు మాత్రమేనని, దేశ సరిహద్దులు, సార్వభౌమత్వానికి సంబంధించిన అంశాల్లో మాత్రం తమ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని జయస్వాల్ స్పష్టం చేశారు.

ఢిల్లీలో కుప్పకూలిన నాలుగంతస్తుల భవనం

- **సౌత్ క్యాంపస్ సమీపంలో ఘటన.. రంగంలోకి రెస్క్యూ టీమ్**
- **సత్య నికేతన్ నైరుతి ప్రాంతంలో భవనం కూలిన ఘటన**
- **శిథిలాల కింద చిక్కుకున్న ఇద్దరి వ్యక్తుల రక్షణ**
- **పీజీగా సేవలందిస్తున్న భవనం కూలిపోయినట్లు అధికారుల వెల్లడి**
- **భవనంలో సుమారు 50 మంది విద్యార్థులు ఉన్నట్లు సమాచారం**
- **సెలవు రోజు కావడంతో పీజీలోనే విద్యార్థులు ఉన్నట్లు వెల్లడి**
- **12 ఫైరింజన్లతో సహాయక చర్యలు చేపట్టిన అధికారులు**


ఢిల్లీ (డీడీ9వార్త):

దేశ రాజధాని ఢిల్లీలో నాలుగు అంతస్తుల భవనం కుప్పకూలింది. సత్య నికేతన్ నైరుతి ప్రాంతంలో ఆదివారం మధ్యాహ్నం ఈ ఘటన చోటుచేసుకుంది. భవనం కూలిపోవడంతో శిథిలాల కింద ఇద్దరు వ్యక్తులు చిక్కుకున్నారు. సహాయక బృందాలు వెంటనే రంగంలోకి దిగి వారిని రక్షించాయి. అయితే మరికొందరు శిథిలాల కింద చిక్కుకుని ఉండొచ్చన్న అనుమానంతో గాలింపు, సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

ఢిల్లీ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్‌కు సమీపంలో ఉన్న ఈ భవనం పీజీగా (పేయింగ్ గెస్ట్) సేవలందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం భవనం కూలిపోయిన సమయంలో అందులో సుమారు 50 మంది విద్యార్థులు ఉండే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. సెలవు రోజు కావడంతో ఎక్కువ మంది విద్యార్థులు పీజీలోనే ఉన్నట్లు వారు వివరించారు.

భవనం ఒక్కసారిగా కుప్పకూలడంతో భారీగా శిథిలాలు పేరుకుపోయాయి. ఘటనాస్థలంలో ఉన్న ఓ విద్యార్థి.. శిథిలాల్లో చిక్కుకున్న వారి నుంచి సాయం కోసం కేకలు వినిపిస్తున్నట్లు తెలిపినట్లు సమాచారం. దీంతో శిథిలాల కింద మరికొందరు ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సమాచారం అందుకున్న వెంటనే అధికారులు సహాయక చర్యలను ప్రారంభించారు. కనీసం 12 ఫైరింజిన్లను ఘటనాస్థలానికి తరలించారు. శిథిలాలను తొలగించేందుకు ఓ ఎక్స్‌కవేటర్‌ను కూడా ఉపయోగిస్తున్నారు. అగ్నిమాపక సిబ్బందికి సహకరించేందుకు విపత్తు ప్రతిస్పందనా బృందాలను సైతం రంగంలోకి దించారు.

ప్రస్తుతం శిథిలాలను తొలగిస్తూ లోపల ఎవరైనా చిక్కుకున్నారా అనే విషయాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు. సహాయక చర్యలు పూర్తయ్యే వరకు భవనం కూలిపోవడానికి గల కారణాలు, బాధితుల సంఖ్యపై పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.



పెళ్లి పేరుతో మోసం..

మొదటిపేజీ తరువాయి

ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురైన మాధురి రాథోడ్ ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, ఆమె చేసిన ఫిర్యాదుపై పోలీసులు తీసుకున్న చర్యలపై మరింత స్పష్టత రావాల్సి ఉంది.





కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ ల పై ప్రజావాణిలో ఫిర్యాదు చేయనున్న టీఆర్ఎస్

- కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ ల పై ప్రజావాణిలో ఫిర్యాదు చేయనున్న టీఆర్ఎస్
- మండల కేంద్రానికి అధిక సంఖ్యలో కార్యకర్తలు రావాలి
- టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఎండి జానీ మియా



ములుగు, సెప్టెంబర్ 6, డీ డీ 9 వార్త :

టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకు లమర్రి లక్ష్మణ్ బాబు, నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి ఆదేశాల మేరకు సోమవారం ఉదయం మల్లంపల్లి మండల కేంద్రంలో ప్రజావాణిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ఫిర్యాదు చేయ నున్నట్లు టిఆర్ఎస్ నాయకులు మమ్మది జానీ మియా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా మండలంలోని కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావా లని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీలు, 13 డిక్లరేషన్లను వెంటనే అమలు చేయాలని ఎన్ని హామీలు నెరవే ర్చారు. ఇప్పటివరకు ఎన్ని హామీలు నెర వేర్చారు శ్వేతాపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



అసెంబ్లీ ప్రాంగణంలో ప్రభుత్వ విప్ కార్యాలయం ప్రారంభం.

- వేద పండితుల మధ్య విప్ విజయరమణ రావు కి ప్రముఖుల శుభాకాంక్షలు.

డిడి9వార్త / పెద్దపల్లి సెప్టెంబర్ 7:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ గా ని యామకమైన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు కి ప్రభు త్వం తరుపున తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో అధికారిక కార్యాలయం కే టాయించడం జరిగింది.ఆ కార్యాలయం ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు వేద పండితులు మధ్య ఆదివారం రోజున మంత్రోత్సవాలతో ప్రారంభం చేయడం జరిగింది.ప్రభుత్వ విప్ కార్యాలయం ప్రా రంభోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి,రా మగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, మనకొండూరు ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయణ, ఎమ్మెల్సీ తానిపత్రి భాను ప్రసాద్ రావు. పలువురు ప్రజా ప్ర తినిధులు పాల్గొన్నారు.వారందరూ ప్రభు త్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు కి శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

టీచర్స్ క్రికెట్ లీగ్ విజేతగా ట్రైబల్ వెల్ఫేర్ థండర్స్

- ఫైనల్‌లో పెదగొల్లగూడెం కాంప్లెక్స్ వారియర్స్‌పై ఘన విజయం

వాజేడు, సెప్టెంబర్ 6 (డీడీ9 వార్త):

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొ ని నిర్వహించిన వాజేడు టీచర్స్ క్రికెట్ ప్రీ మియర్ లీగ్-1లో ట్రైబల్ వెల్ఫేర్ థండర్స్ జట్టు విజేతగా నిలిచింది. ఆదివారం జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్ మ్యాచ్‌లో పెదగొల్లగూడెం కాంప్లెక్స్ వారియర్స్ జట్టుపై విజయం సాధించి తొలి బహుమ తిని కైవసం చేసుకుంది.

విజేత జట్టుకు వాజేడు మండల విద్యాశాఖ అధికారి టి. వెంకటేశ్వర్లు చేతుల మీదుగా తొలి బహుమతి, ట్రోఫీని అందజేశారు. ఈ సందర్భంగా తొలి ట్రోఫీని కోకిల శ్రీరంగం, సహాయక ఉపాధ్యాయులు స్పాన్సర్ చేయగా, రెండో ట్రోఫీని పి. నాగే శ్వరరావు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యా యులు స్పాన్సర్ చేశారు.

కార్యక్రమంలో ఇరు జట్ల కెప్టెన్లు బద్రి, రాజేష్తో పాటు జట్టు సభ్యులు నాగేంద్ర ప్రసాద్, జి. అనిల్, ఈ. అనిల్, పవన్, చం ద్రకాంత్, నరసింహ, సాగర్, రాంబాబు, జయేందర్, బాలాజీ, నర్సింగరావు, జనా ర్దన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందిం చడంతో పాటు పరస్పర స్నేహభావాన్ని పెంపొందించేందుకు ఈ క్రికెట్ లీగ్ నిర్వ హించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.



మాలల రోస్టర్ పాయింట్ సవరించాలని ధర్నా

మెదక్ సెప్టెంబర్ 06 (ప్రజా స్వరం)

మాలల రోస్టర్ పాయింట్‌ను 10లోకి సవరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబ ర్ 7న ఉదయం 10 గంటలకు మెదక్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించను న్నట్లు మాలల జేఏసీ జిల్లా చైర్మన్లు జెల్లా సుధాకర్, కల్లూరు సంజీవ్ తెలిపారు. నూతన రోస్టర్‌లో మాలలను 22వ పాయింట్‌లో చేర్చడం వల్ల విద్యా, ఉద్యోగ నియామకాల్లో అన్యాయం జరుగుతోందన్నారు. ధర్నాకు మాల విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ 420 హామీలు. 1000 రోజుల దగా పాలనపై బీఆర్ఎస్ పోరుబాట.

డిడి9వార్త / రామగుండం సెప్టెంబర్ 7:

ఆటో డ్రైవర్ల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసిన మాజీ మంత్రివర్యులు ధర్మపురి మాజీ శాస నసభ్యులు కొప్పుల ఈశ్వర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు, 1000 రోజుల పాలనలో వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎ స్ పార్టీ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల నిరసన కా ర్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి హాజరుకాగా, ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొని ఆటో డ్రైవర్లకు మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడు తూ..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పిందని విమర్శిం చారు. ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు.మహిళల కు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేయడంతో ఆటో డ్రైవర్ల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆరోపించారు.ఆటో డ్రైవర్ల కోసం ఆటో కా ర్పొరేషన్, ఆటో భవన్, ఇన్సూరెన్స్, సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలను కూడా ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. అప్పులు చేసి ఆటోలు కొనుగోలు చేసిన డ్రై వర్లు ఈ ఏం ఐ,లు చెల్లించలేక తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని, పలువురు ఆత్మహత్య లకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వ్యాల్ల హరీష్ రెడ్డి మాట్లాడు తూ.. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీల్లో ఒక్కటీ సక్రమంగా అమలు కాలేదని విమ ర్శించారు. "రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఈ నెల 7న జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఆటో కార్మికుల సంక్షేమ బిల్లును ప్రవేశపెట్టాలి" అని డిమాండ్ చేశారు.రామగుండంలో ఆటో డ్రైవర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ట్రాఫిక్ చలాన్ల పేరుతో మరింత భారం మో పుతున్నారని హరీష్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ము ఖ్యమంత్రి కేసీఆర్ ఆటో కార్మికుల సంక్షేమా నికి ప్రాధాన్యత ఇచ్చారని, వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారని తెలిపారు.ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, సంక్షేమ బిల్లు తీసుకురావాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోర కంటి చందర్, కౌశిక హరి, మేకల సమ్మయ్య, ఆటో కార్మిక సేవ సమితి అధ్యక్షులు కదార్ల శ్రీధర్ మరియు భారీ సంఖ్యలో ఆటో కార్మికులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





గొత్తెకోయ కుటుంబగోడు వినేదెవరు..?

- కర్రెగుట్టల సమీప అడవిలో మందుపాతర పేలి గిరిజనుడు మృతి
- అడవి ఉత్పత్తులే జీవనాధారం.. అడవికెళ్లకపోతే పూట గడవని దుస్థితి
- మృతుడి కుటుంబానికి ఉద్యోగం, రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్

ఏటూరునాగారం, క్రైం, డీడీ 9 వార్త

అడవినే నమ్ముకుని..అడవి ఉత్పత్తులపైనే ఆధారపడి జీవిస్తున్న గొత్తెకోయ గిరిజన కుటుంబంపై మరో విషాదం అలుముకుంది. కర్రెగుట్టల సమీప అడవిలో మందుపాతర పేలడంతో పామునూరు గూడెంకు చెందిన మడకం నాగేశ్వరరావు మృత్యువాత పడిన ఘటన ఆ కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది.రోజూ అడవికి వెళ్తేనే పూట గడిచే పరి స్థితి. కంకవనం,తునికాకు, చీపుర్ల తయారీకి ఉపయోగించే అటవీ ఉత్పత్తులు,పశువుల మేత కోసం అడవిపై ఆధారపడుతున్న గిరిజను లకు అడవే జీవనాధారం. అలాంటి అడవిలోనే ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి రావడంపై గిరి జనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అడవే జీవనాధారం..

అదే అడవిలో కబలించిన మృత్యువు..!

ములుగు జిల్లా వెంకటాపురం (నూగూరు) సమీపంలోని కర్రెగుట్టలకు అవతల ఉన్న పాముునూరు గూడెంకు చెందిన మడకం నా గేశ్వరరావు మరో ఐదుగురితో కలిసి అడవికి వెళ్లిన సమయంలో ఈ విషాదం చోటుచేసుకు న్నట్లు స్థానికులు చెబుతున్నారు.అడవిలో దాగి ఉన్న మందుపాతర పేలడంతో నాగేశ్వరరావు ప్రాణాలు కోల్పోయాడు.అడవిలోకి వెళ్లకుండా ఇంట్లో ఉంటే ఆకలి..అడవిలోకి వెళ్తే ప్రాణభ యం..మరి ఈ గిరిజనుల బతుకులకు భరోసా ఎవరు..? అనే ప్రశ్నలు ఇప్పుడు వినిపిస్తున్నా యి.

ఆ కుటుంబం గోడు వినేదెవరు..?

నాగేశ్వరరావు మరణంతో అతని కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది.కుటుంబానికి అండగా నిలిచిన పోషకుడు మృతి చెందడంతో ఇంటి బాధ్యతలు ఒక్కసారిగా కుటుంబ సభ్యు లపై పడ్డాయి.కుమారులు పెద్దవాళ్లయినా కుటుంబ భారాన్ని మోయాల్సిన పరిస్థితి ఏర్ప డింది.జన్మనిచ్చిన తండ్రిని కోల్పోయిన కుటుం బానికి ఇప్పుడు ప్రభుత్వం అండగా నిలవాల్సిన అవసరం ఉంది.బాధిత కుటుంబాన్ని కేవలం పరామర్శలతో వదిలేయకుండా ఆర్థికంగా ఆదు కోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఆరు నెలల్లో వరుస ఘటనలు..

గిరిజనుల ప్రాణాలకు విలువ లేదా..?

కర్రెగుట్టల పరిసర అడవుల్లో వంటచెరకు, పశువుల మేత,చీపుర్లకు అవసరమైన అటవీ ఉత్పత్తులు, తునికాకు సేకరణ కోసం వెళ్లే గిరి జనులు ప్రమాదాలకు గురవుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి.గతంలోనూ మందు పాతరల ఘటనల్లో గిరిజనులు ప్రాణాలు కోల్పో వడం, గాయాలతో మంచానపడిన సందర్భాలు అనేకంగా ఉన్నాయని స్థానికులు పేర్కొంటు న్నారు.అటు అన్నల భయం..ఇటు పోలీసుల భయం..మధ్యలో నలిగిపోతున్నది మాత్రం అమాయక గిరిజనులే.. అడవిని నమ్ముకుని బతుకుతున్న ప్రజలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఎవరిది..? వారి ప్రాణాలకు భరోసా కల్పించేది ఎవరు..? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.


ప్రభుత్వం స్పందించాలి..

కుటుంబాన్ని ఆదుకోవాలి

మడకం నాగేశ్వరరావు కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని గ్రామ సర్పంచ్,గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా అందిం చాలని కోరుతున్నారు.మందుపాతర పేలుళ్ల కు కారణాలు, బాధ్యులెవరు అనే అంశంపై సమగ్ర విచారణ జరిపి,అడవుల్లోకి వెళ్లే గిరిజ నుల భద్రతకు తగిన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గిరిజనుల ఓట్లు కావాలి.. వారి సంక్షేమం కూడా కావాలి.. కానీ వారి ప్రా ణాలకు భరోసా ఎవరు ఇస్తారు.. ఇప్పటికైనా ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం స్పందించి గొత్తెకోయ కుటుంబానికి అండగా నిలవాలి. లేదంటే మరో కుటుంబం ఇదే గోడు చెప్పుకునే పరిస్థితి రాకూడదని గిరిజనులు కోరుతున్నారు.









గిరిజన దర్బార్, ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

- ఐటీడీఏ పీవో బి.రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ

భద్రాచలం టౌన్ (డీడీ 9 వార్త), సెప్టెంబరు 6

భద్రాచలం ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యా లయాల్లో సోమవారం నిర్వహించనున్న గిరిజన దర్బార్ , ప్రజావాణి కార్యక్రమాలకు అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారు లు, డివిజన్ స్థాయి అధికారులు సకాలంలో హాజరు కావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ , సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గి రిజనులు, ప్రజలు తమ సమస్యలకు సం బంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందజేయాలని సూచించారు. ఆయా శాఖలకు సంబంధించిన సమస్యలపై ప్రజలు అందించే ఫిర్యాదులను సంబంధిత అధికారులు పరిశీలించి, పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని వారు పేర్కొ న్నారు. ఐటీడీఏ పరిధిలోని అన్ని శాఖల యూనిట్ అధికారులు, డివిజన్ అధికారు లు ఉదయం 10.30 గంటలకు భద్రాచలం ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయాల్లోని సమావేశ మందిరాల్లో తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.





భద్రాద్రి రామయ్యకు వైభవంగా నిత్యకల్యాణం

భద్రాచలం టౌన్ (డీడీ 9 వార్త), సెప్టెంబరు 6

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి ఆదివారం స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనారాధన, పుణ్యాహ వచనం, కంకణధారణ, జీలకరబెల్లం, మాం గల్యధారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం వైదిక బృందం నిర్వహించారు. కల్యాణం అనంతరం కల్యాణంలో పాల్గొన్న దాతలు స్వామి వారి దివ్య దర్శనంతో పాటు, అన్నప్రా దంను భక్తులకు అందజేశారు.







పుష్కరాకు వచ్చే భక్తుల కోసం డార్మెంటరీ హాళ్ల నిర్మాణం

- **రూ.1.50 కోట్లతో భద్రాచలంలో జీ+1 భవనానికి భూమిపూజ**
- **గోదావరి పుష్కరాల నాటికి పనులు పూర్తి చేయాలి**
- **ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, కలెక్టర్ అంకిత్‌ల వెల్లడి**

భద్రాచలం టౌన్ (డీడీ 9 వార్త), సెప్టెంబరు 6

వచ్చే ఏడాది జూన్ జూలై నెలల్లో నిర్వహించనున్న గోదావరి పుష్కరాలకు భద్రాచలం వచ్చే భక్తుల సౌకర్యార్థం డార్మెంటరీ హాల్‌ను నిర్మిస్తున్నట్లు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ అంకిత్‌లు తెలిపారు. ఆదివారం భద్రాచలంలోని అమ్మ సత్రం ప్రాంతంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ.1.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న జీ+1 డార్మెంటరీ భవనానికి వారు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావులు మాట్లాడుతూ భక్తులకు కనీస వసతులు కల్పించాలనే ఉద్దేశంతో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో డార్మెంటరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. పుష్కరాల ఏర్పాట్లపై ప్రతి పది రోజులకు ఒకసారి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. ఘాట్ నిర్మాణాలను ఇరిగేషన్ శాఖ, తాగునీటి సరఫరా ఏర్పాట్లను ఆర్ డబ్ల్యూఎస్ శాఖ, రహదారి పనులను ఆర్ అండ్ బీ శాఖ అధికారులు చేపట్టి ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలని సూచించారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో చేపట్టిన ఘాట్ లు, డార్మెంటరీలు తదితర నిర్మాణ పనులను పుష్కరాల నాటికి సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లో పుష్కర పనులు కొనసాగుతున్నాయని, భద్రాచలంలో చేపడుతున్న పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఈఓ దామోదర్, సర్పంచ్ పూనం కృష్ణ, ఉప సర్పంచ్ రత్నం కవిత, వార్డు సభ్యులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అసెంబ్లీకి రాని కేసీఆర్.. తక్షణమే రాజీనామా చేయాలి..





- **ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**

మణుగూరు. సెప్టెంబర్ 6(డి డి 9వార్త)

ప్రతిపక్ష నేతగా అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలను ప్రస్తావించకుండా ఫామ్‌హౌస్‌కే పరిమితమైన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన పదవికి రాజీనామా చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రజల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని, ప్రజలు అప్పగించిన బాధ్యతను నిర్వర్తించలేని పరిస్థితిలో ప్రతిపక్ష నేత పదవిలో కొనసాగడం సమంజసం కాదని అన్నారు. కేసీఆర్ వైఖరిని నిరసిస్తూ ఆదివారం మణుగూరులో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. క్యాంప్ కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా తరలివచ్చారు. అనంతరం మణుగూరు అంబేద్కర్ సెంటర్‌లో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించి కేసీఆర్ తీరుపై నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రజలు ఇచ్చిన పదవి ఫామ్‌హౌస్‌లో కూర్చోవడానికి కాదని అన్నారు. ప్రతిపక్ష నేతగా అసెంబ్లీకి హాజరై ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సభలో ప్రస్తావించి, ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన బాధ్యత కేసీఆర్‌పై ఉందన్నారు. "అసెంబ్లీకి రాకుండా ప్రజల గొంతుక ఎలా అవుతారు?" అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై సభలో నిలబడి మాట్లాడకుండా బయట నుంచి రాజకీయ విమర్శలు చేయడం ఏ రకమైన ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో ప్రజల సమస్యలు గుర్తొచ్చాయని, ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు దూరంగా ఉండటం విడ్డూరంగా ఉందన్నారు.

ప్రతిపక్ష నేత పదవి అలంకారప్రాయం కాదని, ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు, వారి సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్లేందుకు రాజ్యాంగబద్ధంగా లభించిన బాధ్యత అని పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఫామ్‌హౌస్ రాజకీయాలతో ప్రజల సమస్యలు పరిష్కారం కావని, ప్రజల మధ్యకు వచ్చి వారి కష్టాలను తెలుసుకుని వాటిని అసెంబ్లీలో ప్రస్తావించాలని సూచించారు. "ప్రజలు మీకు ఓటు వేసింది ఫామ్‌హౌస్‌లో ఉండటానికి కాదు.. అసెంబ్లీకి వచ్చి ప్రజల గొంతుకగా నిలబడటానికి అని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ప్రతిపక్ష నేతగా తన బాధ్యతను నిర్వర్తించకుండా ప్రజల సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు గురించి ఇతరులకు చెప్పాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. టీఆర్ఎస్ నాయకులు తమకు ప్రతిపక్ష పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదని, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం అంటే అసెంబ్లీలో ఉండి ప్రజల సమస్యలపై ప్రశ్నించడం, ప్రభుత్వాన్ని నిలదీయడం అని స్పష్టం చేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పును కేసీఆర్ గౌరవించి ఆత్మపరిశీలన చేసుకోవాలని, ప్రజల మధ్యకు వచ్చి పనిచేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుతో పాటు స్థానిక సర్పంచులు, ఉపసర్పంచులు, మండల అధ్యక్షులు, మండల కార్యదర్శులు, టౌన్ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, మహిళా నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ సెంటర్‌లో రాస్తారోకో సందర్భంగా కేసీఆర్ అసెంబ్లీకి హాజరై ప్రతిపక్ష నేతగా తన బాధ్యతలను నిర్వర్తించాలని నినాదాలు చేశారు.

ప్రజలు ఎన్నుకున్న నాయకుడు ప్రజలకు, ప్రజాస్వామ్య వ్యవస్థకు జవాబుదారీగా ఉండాలని, బాధ్యతలు నిర్వర్తించలేని పక్షంలో పదవికి రాజీనామా చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.

అశ్వాపురం రైతుల చిరకాల ఆకాంక్ష సాకారం...

- **తుమ్మల చెరువు రైతుల సాగునీటి కల నెరవేరే దిశగా కీలక అడుగు**
- **మారెళ్ళపాడు లెఫ్ట్ కెనాల్ ట్రయల్ రన్ సక్సెస్..**

మణుగూరు. సెప్టెంబర్ 6(డి డి 9వార్త)

తుమ్మల చెరువు రైతుల చిరకాల సాగునీటి కల సాకారం దిశగా మరో కీలక ముందడుగు పడింది. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవ, కృషితో చేపట్టిన మారెళ్లపాడు లెఫ్ట్ కెనాల్ ట్రయల్ రన్ విజయవంతమైంది. దీంతో తుమ్మల చెరువు ఆయకట్టు రైతుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.

గోదావరి జలాలను తుమ్మల చెరువుకు తరలించి రైతులకు సాగునీరు అందించాలన్నది ఈ ప్రాంత రైతుల ఏళ్ల తరబడి ఉన్న చిరకాల కోరిక. ఈ కోరికను నెరవేర్చేందుకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నిరంతరం కృషి చేస్తూ, అధికారులతో సమన్వయం చేస్తూ ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో ఆదివారం మారెళ్లపాడు లెఫ్ట్ కెనాల్‌కు ట్రయల్ రన్ నిర్వహించగా, ట్రయల్ రన్ విజయవంతం కావడంతో రైతుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు ఈ విజయాన్ని పండుగ వాతావరణంలో జరుపుకున్నారు.

ట్రయల్ రన్ విజయవంతం కావడంతో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అధికారులు, సిబ్బందికి రైతులు స్వీట్లు పంచి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా సాగునీటి కోసం ఎదురుచూస్తున్న తమకు ఈ రోజు ఎంతో సంతోషకరమైన రోజని రైతులు పేర్కొన్నారు.

"గోదావరి జలాలు మా పొలాలకు చేరి పచ్చని పంటలు పండితే అంతకంటే ఆనందం మరొకటి ఉండదు. మా చిరకాల కోరిక నెరవేరే దిశగా ట్రయల్ రన్ సక్సెస్ కావడం రైతులందరికీ పండుగ రోజు" అంటూ రైతులు ఆనందం వ్యక్తం చేశారు.



మారెళ్లపాడు లెఫ్ట్ కెనాల్ ద్వారా గోదావరి జలాలు తుమ్మల చెరువుకు చేరడంతో ఆయకట్టు పరిధిలోని రైతులకు సాగునీటి కష్టాలు గణనీయంగా తగ్గనున్నాయి. సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు, పంటలకు భరోసా లభిస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రైతుల చిరకాల ఆకాంక్షకు తొలి ఫలితం మారెళ్లపాడు లెఫ్ట్ కెనాల్ ట్రయల్ రన్ సక్సెస్... తుమ్మల చెరువు రైతుల ముఖాల్లో ఆనందం.. ఇది నిజంగా రైతుల పండుగే.





కేసీఆర్ రాజీనామా కోరే నైతిక హక్కు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ఎక్కడిది?..

- **మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు తురక రామకోటి.**

మణుగూరు. సెప్టెంబర్ 6(డి డి 9వార్త)



"అసెంబ్లీకి రాని కేసీఆర్ రాజీనామా చేయాలి" అంటూ మణుగూరులో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ర్యాలీ, రాస్తారోకో చేయడం హాస్యాస్పదంగా ఉందని మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు తురక రామకోటి తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం కోసం చావునోట్లో తలపెట్టి పోరాడిన నాయకుడు కేసీఆర్. తెలంగాణ సాధన కోసం సాగిన సుదీర్ఘ ఉద్యమంలో కేసీఆర్ పాత్రను తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మరిచిపోరు. అలాంటి నాయకుడి రాజీనామా కోరుతూ అధికార పార్టీ ఎమ్మెల్యేలు రోడ్లపై ధర్నాలు చేయడం చూస్తుంటే "ఇది రాజకీయ వ్యంగ్యమా? లేక చరిత్రను మరిచిన అహంకారమా?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారని రామకోటి అన్నారు. తెలంగాణ రాకపోయి ఉంటే ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులకు ఈ పదవులు, ఈ అధికారాలు ఎక్కడి నుంచి వచ్చేవి? తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజల ఓట్లతో ఎన్నుకోబడిన నాయకుడిని "రాజీనామా చేయాలి" అని డిమాండ్ చేసే ముందు, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ఆరు గ్యారెంటీలు, వందలాది హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం — ప్రజల సమస్యలపై ముందుగా సమాధానం చెప్పాలి. రైతులు, యువత, ఉద్యోగులు, మహిళలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించకుండా కేసీఆర్ రాజీనామా అంటూ రోడ్లపై రాజకీయ ప్రదర్శనలు చేయడం ప్రజలను పక్కదారి పట్టించడమేనని విమర్శించారు. "కేసీఆర్‌ను తిడితే తెలంగాణ చరిత్ర మారదు... తెలంగాణ ప్రజల జ్ఞాపకాలను చెరపలేరు. అధికారం శాశ్వతం కాదు. ప్రజల తీర్పే అంతిమ తీర్పు." అని తురక రామకోటి హెచ్చరించారు.

కేసీఆర్‌పై ఎన్ని రాజకీయ ఆరోపణలు చేసినా, తెలంగాణ సాధనలో ఆయన పోషించిన పాత్రను మాత్రం ఎవరూ చెరపలేరని స్పష్టం చేశారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, ప్రజా సమస్యలపై నిలదీసే రోజు దగ్గరలోనే ఉందని అన్నారు. తెలంగాణ కోసం పోరాడిన నాయకుడిని అవమానించడం కాదు... తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని గౌరవించడం నేర్చుకోవాలని హితవు పలికారు.



60 ఏళ్ల సాగునీటి గోస తీర్చిన
మహానుభావుడు కేసీఆర్..

- **స్వరాష్ట్రంలో సాకారమైన సాగునీటి కల.**
- **సీతారామ ప్రాజెక్టు, మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం బీఆర్ఎస్ ప్రభుత్వ పుణ్యమే..**
- **బీఆర్ఎస్ పోరాట ఫలితమే.. నేడు తుమ్మలచెరువుకు గోదావరి జలాలు..**

మణుగూరు. సెప్టెంబర్ 6(డి డి 9వార్త)

దశాబ్దాలుగా సాగునీటి కోసం ఎదురుచూస్తున్న తుమ్మలచెరువు ఆయకట్టు రైతుల కల నేడు సాకారమవుతోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం సాగునీటి రంగానికి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యత ఫలితంగానే సీతారామ ప్రాజెక్టు, మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం వంటి భారీ సాగునీటి కార్యక్రమాలు ముందుకు సాగాయని బీఆర్ఎస్ శ్రేణులు పేర్కొంటున్నాయి.

సుమారు 60 ఏళ్లుగా సాగునీటి కోసం ఎదురుచూస్తున్న రైతుల గోసను తీర్చేందుకు కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు కీలకంగా నిలిచాయని వారు తెలిపారు. ముఖ్యంగా తుమ్మలచెరువు ఆయకట్టుకు నీటిని అందించే విషయంలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ముందు చూపుతో చేసిన ప్రయత్నాలు, ప్రభుత్వంపై సాగించిన పోరాటం ఫలించిందని పేర్కొన్నారు.

సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను ఆయకట్టు ప్రాంతాలకు మళ్లించే లక్ష్యంతో చేపట్టిన పనులు, మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం వంటి కార్యక్రమాలు ఈ ప్రాంత రైతాంగానికి సాగునీటి భరోసాను కల్పించాయని బీఆర్ఎస్ నాయకులు అన్నారు.

"తుమ్మలచెరువుకు నీళ్లు రావడం వెనుక బీఆర్ఎస్ చేసిన పోరాటం ఉంది. రైతుల సాగునీటి హక్కు కోసం నిరంతరం పోరాడిన ఫలితమే నేడు గోదావరి జలాల విడుదల" అని వారు పేర్కొన్నారు.

సాగునీటి కోసం తరతరాలుగా ఎదురుచూసిన రైతుల పొలాలకు నీరు చేరడంతో ఈ ప్రాంతంలో వ్యవసాయానికి కొత్త ఊపిరి వస్తుందని, రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడే అవకాశం ఏర్పడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

"60 ఏళ్ల సాగునీటి గోసకు తెర.. తుమ్మల చెరువుకు గోదావరి జలాల బాట" ఇది బీఆర్ఎస్ పార్టీ పోరాట ఫలితం అని బీఆర్ఎస్ శ్రేణులు పేర్కొన్నాయి.

అదేవిధంగా మండలంలో ఉన్నటువంటి ఎర్ర బొక్కల చెరువు, చింతలచెరువు, తీగల చెరువు, ఎలకలగూడెం కొత్తచెరువు, మామిళ్ళవాయి వెంకటాపురం చెరువులకు మరియు మండలంలోని ఉన్నటువంటి అన్ని చెరువుల ద్వారా రైతులకు సాగునీరు అందించడమే మారెళ్ళపాడు ప్రధమ ఉద్దేశం కావున ఆ డిజైనింగ్ ప్రకారం తక్షణమే మరికొన్ని నిధులు మంజూరు చేయించి త్వరగా పనులు ప్రారంభించి రైతాంగాన్ని ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని వారు పేర్కొన్నారు.ఆనాటి కేసీఆర్ కల, రేగా కాంతారావు కృషే ఈనాటి మారెళ్ళ పాడు ద్వారా తుమ్మలచెరువు కు నీరు అందిస్తున్న సంకల్పం అని, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మహిళలు గంగమ్మ తల్లికి పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కెసిఆర్, రేగా కాంతారావు చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తూ పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు





గిరిజన బిడ్డకు న్యాయం జరిగే వరకు ఆసుపత్రి ఎదుట నుంచి కదలం

- **శిరీష హత్య జరిగిన తుక్కుగూడ ప్రైవేట్ ఆసుపత్రిని తక్షణమే సీజ్ చేయాలని డిమాండ్**
- **బాధిత కుటుంబంతో కలిసి ఆసుపత్రి ఎదుట బైఠాయించిన జనసేన నాయకులు**
- **అల్లాడి తనీష్ ఆధ్వర్యంలో నిరసన**

రంగారెడ్డి,సెప్టెంబర్ 6,(డిడి9 వార్త):

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని తుక్కుగూడ ప్రైవేట్ ఆసుపత్రిలో పనిచేస్తూ హత్యకు గురైన గిరిజన బిడ్డకు న్యాయం చేయాలని, ఘటనకు సంబంధించిన ఆసుపత్రిని తక్షణమే సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ జనసేన నాయకులు ఆదివారం ఆసుపత్రి ఎదుట బైఠాయించారు.

బాధిత కుటుంబ సభ్యులతో కలిసి జనసేన రాష్ట్ర నాయకులు అల్లాడి తనీష్ సారథ్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన బాలిక హత్యకు గురైన ఆసుపత్రిని సీజ్ చేసే వరకు ఆసుపత్రి ఎదుట నుంచి కదలబోమని అన్నారు. ఆసుపత్రి యాజమాన్య నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

"గిరిజన బిడ్డకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం. హత్య జరిగిన ఆసుపత్రిని తక్షణమే సీజ్ చేసి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి" అని అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ప్రేమ్ గాంధీ, ఆకుల శ్రీకాంత్, రాజు నాయక్, వెంకట్ నాయుడు, శివ, రామకృష్ణ, లింగం నాయక్ తదితరులు పాల్గొన్నారు.



సేంద్రియ ఎరువుల వాడకం వల్ల రైతులకుఅధిక దిగుబడులు..

- **బీసీఐ. సంస్థ నిర్వాహకుడు కడదారపు స్వామి**

అదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం (డిడి 9 వార్త)

తలమడుగు మండల కేంద్రంలో గల రైతు వేదికలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ కేశవా పూర్ ఎఫ్ పి సి ఎల్ సంస్థ ఆధ్వర్యంలో స్టేక్ హోల్డర్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో సఖి కేంద్రం వారు. ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు. ఆరోగ్యశాఖ వారు. షీ టీం సభ్యులు. పాఠశాల ఉపాధ్యాయులు.సంస్థ క్లస్టర్ సాదిక్ పాషా పి యు మేనేజర్ చంద్రకాంత్. మరియు. భావన మేడం పాల్గొని. కార్యక్రమంలొ సంస్థ ప్రతినిధులు ఆయా శాఖల డిపార్ట్మెంట్ వారి నుంచి సలహాలు సూచనలు తీసుకోవడం జరిగింది అని సంస్థ నిర్వాహకుడు. కడదారపు స్వామి తెలిపారు.

కేశవపూర్ సంస్థ వారు చేస్తున్న కార్యక్రమాలు వారికి తెలియజేయడం జరిగింది. ఆరోగ్యశాఖ వారు మాట్లాడుతూ. రైతులు పురుగుల మందు ఉపయోగం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.

షీ టీం వారు మాట్లాడుతూ. మహిళల గురించి వారు చేస్తున్న పని గురించి. మహిళలకుపలురకాలఅవగాహనకల్పించారు. ఫారెస్ట్ అధికారులు మాట్లాడుతూ. అడవి జంతువుల భారి నుండి. తమను తాము రక్షించుకునే విధంగా మరియు. అడవి జంతువుల వల్ల పంట నష్టం గాని. ప్రాణ నష్టం గానీ. జరిగినప్పుడు. ప్రభుత్వం చే నష్టపరిహారం. పొందే విధానాన్ని గురించి రైతులకుపూర్తిఅవగాహనకల్పించారు.క్లస్టర్ కోఆర్డినేటర్.సాదిక్ పాషా మాట్లాడుతూ. రైతులు అధిక మోతాదులో ఎరువులు వాడి నష్టపోకుండా. మట్టి పరీక్షలు చేయించుకొని. వాటి ఆధారంగా. సేంద్రియ ఎరువులు వాడడం వలన. అధికదిగుబడులతోపాటు. వాతావరణం తో పాటు రైతు ఆరోగ్యం కాపాడుకోవచ్చుఅన్నారు..ఈకార్యక్రమంలో. సుమారు. 29. యూనిట్ సభ్యులు పాల్గొన్నట్లు తెలిపారు



మహా సభలకు బయలు దేరిన సోనాల ఏ ఐ టి యు సి

- **చలో కరీంనగర్ రాష్ట్ర మహాసభలకు బయలుదేరుతున్న ఏఐటియుసి సోనాల మండల భవన నిర్మాణ కార్మిక సంఘం**

ఆదిలాబాద్ జిల్లా: సోనాల మండలం: సె-

పైంబర్ 06: (డిడి 9 వార్తా న్యూస్):-

ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి సోనాల మండల అధ్యక్షులు & సభ్యులు కొండమడుగు శంకర్, బర్కుంటి చిన్నయ్య, అంగునూరి ఆశన్న, పడిగల విట్టల్ , చెట్లపల్లి లక్ష్మణ్, పడాల రామ్మూర్తి, గొర్రె సాయి అశోక్, ఇతర కార్మికులంతా కలిసి వెళ్లడం జరిగింది



అడవిని కొల్లగొడుతున్న మట్టి తవ్వకాలు..!

- **మేడారంలో ఇళ్లు, షాపులకు మట్టి విక్రయాలు**
- **జంపన్నవాగు నుంచి ఇసుకను ట్రాక్టర్లతో తరలింపు**
- **చెట్లు, చిన్న మొక్కలను ధ్వంసం చేస్తున్న అక్రమ తవ్వకాలు**
- **అటవీ, రెవెన్యూ అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం**

ములుగు జిల్లా క్రైం, డీడీ–9, సెప్టెంబర్ 06:

ములుగు జిల్లా మేడారం పరిసర ప్రాంతాల్లో మట్టి,ఇసుక అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఊరట్టం సమీపంలోని అటవీ ప్రాంతంలో కొందరు వ్యక్తులు యంత్రాలతో మట్టిని తవ్వి, ట్రాక్టర్ల ద్వారా తరలిస్తూ విక్రయిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.ఊరట్టం సమీపంలోని స్మశానవాటికకు ఎదురుగా ఉన్న అటవీ ప్రాంతంలో గత నాలుగు రోజులుగా మట్టి తవ్వకాలు జరుగుతున్నట్లు సమాచారం.యంత్రాలతో మట్టిని తవ్వడంతో అక్కడి చిన్న మొక్కలు, చెట్లు నేలకూలుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రహదారి వెంట వెళ్లే పాదచారులు యంత్రాల శబ్దాలను గమనించి ఈ విషయాన్ని విలేకరులు, అటవీశాఖ అధికారులు,రెవెన్యూ అధికారులు,స్థానిక పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.

జాతర షాపులకు మట్టి విక్రయాలు...

మేడారం జాతర సందర్భంగా షాపులు ఏర్పాటు చేసుకునే వారికి మట్టిని విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అటవీ ప్రాంతం నుంచి యంత్రాలతో మట్టిని తవ్వి ట్రాక్టర్లలో తరలించి ,జాతర ప్రాంతంలోని షాపుల నిర్వాహకులకు విక్రయిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.ఈ వ్యవహారం బహిరంగంగానే జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని వారు విమర్శిస్తున్నారు.

చెట్లు, మొక్కలకు తీవ్ర నష్టం....

అక్రమ మట్టి తవ్వకాల కారణంగా అటవీ ప్రాంతంలోని చిన్న మొక్కలు, చెట్లు ధ్వంసమవుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మట్టిని యంత్రాలతో తవ్వే క్రమంలో వృక్ష సంపదకు నష్టం కలుగుతోందని,ఇదే పరిస్థితి కొనసాగితే అడవులపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు.



అటవీ సంపదను కాపాడాల్సిన అధికారులు అక్రమ తవ్వకాలను అడ్డుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రెవెన్యూ అధికారులు కూడా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

అధికారుల చర్యల కోసం ఎదురుచూపులు...

ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు స్పందించి ఊరట్టం సమీపంలోని అటవీ ప్రాంతంలో జరుగుతున్న మట్టి తవ్వకాలపై విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమంగా మట్టి తవ్వుతున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.అదేవిధంగా మేడారం పరిసర ప్రాంతాల్లో మట్టి, ఇసుక తవ్వకాలు,అక్రమ తరలింపులపై అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని పలుగ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఒడ్డరిగూడెం,రెడ్డిగూడెం,చిలకలగుట్ట వైపు వెళ్లే రహదారుల పరిసరాల్లోనూ అక్రమ మట్టి,ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయని,అధికారులు సమగ్రంగా తనిఖీలు నిర్వహించాలని వారు కోరుతున్నారు.అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట వేసి అటవీ సంపదను కాపాడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.







మేడారంలో పర్యటించిన ఇరిగేషన్ చీఫ్..!

- **జంపన్నవాగులో పనులు చేపట్టేందుకు పరిశీలన**
- **ఊరట్టం రహదారి పక్కన పంటల రక్షణకు కరకట్ట నిర్మాణంపై పరిశీలన**
- **వరద ముంపు లేకుండా చర్యలు.. భక్తులకు సౌకర్యాల కల్పనకు ప్రణాళిక**

ములుగు జిల్లా క్రైం:

భక్తులు,రైతుల సౌకర్యం కోసం జంపన్నవాగు పరిసర ప్రాంతాలను ఇరిగేషన్ ఇంజినీరింగ్ చీఫ్ ఆదివారం పరిశీలించారు.ఆయన వెంట సంబంధిత శాఖ అధికారులు ఉన్నారు. తొలుత జంపన్నవాగును సందర్శించి,అక్కడ చేపట్టాల్సిన పనులు,వాటి ప్రదేశాలను పరిశీలించారు.అనంతరం ఊరట్టం రహదారి వైపు వెళ్లి పరిశీలన చేపట్టారు.రహదారి పక్కన ఉన్న పంట పొలాలకు వరద ముంపు సమస్య తలెత్తకుండా కరకట్ట నిర్మాణం చేపట్టే అంశంపై గ్రామస్తులు, రైతులు సూచించిన ప్రాంతాలను పరిశీలించారు. వరద నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం కలగకుండా పనులు చేపట్టాలని అధికారులకు సూచించినట్లు సమాచారం.మేడారం జాతర సమయంలో జంపన్నవాగు పరిసర ప్రాంతాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.జంపన్నవాగు చుట్టుపక్కల వరదల ప్రభావం తగ్గించేలా, నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా అవసరమైన పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అధికారులు నిర్ణయించారు.మొత్తంగా సంబంధిత ప్రాంతాలను పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు,అవసరమైన పనులను కొద్దిరోజుల్లోనే చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.



గోదావరి నదీహారతి నయనానందకరం

- **భక్తిశ్రద్ధలతో హారతి.. ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలగాలని ఆకాంక్ష**
- **భద్రాద్రి పురోహితుల సంఘం అధ్యక్షుడు రామవజ్జల రవికుమార్**

భద్రాచలం టౌన్ (డిడీ 9 వార్త), సెప్టెంబరు 6:

శ్రీ సీతారామచంద్రస్వామి వారి దివ్యక్షేత్రమైన భద్రాచలంలో గోదావరి నదీహారతి కార్యక్రమం ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గోదావరి కరకట్ట ప్రాంతంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నదీమాతకు భక్తిపూర్వకంగా నీరాజనాలు సమర్పించారు.

ఈ సందర్భంగా భద్రాద్రి పురోహితుల సంఘం అధ్యక్షుడు రామవజ్జల రవికుమార్ మాట్లాడుతూ శ్రావణ బహుళ దశమి అత్యంత పుణ్యప్రదమైన రోజని తెలిపారు. లోకకల్యాణార్థం గోదావరి మాతకు సమర్పించే హారతులతో ప్రజలకు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు. గోదావరి నదీహారతిని కనులారా వీక్షించే భక్తులకు పుణ్యఫలాలు లభిస్తాయని పేర్కొన్నారు.

గత జిల్లా కలెక్టర్ సంకల్పంతో ప్రతి ఆదివారం భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో గోదావరి నదీహారతి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్థులు పాల్గొని శ్రీరాముడి అనుగ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందుతున్నారని చెప్పారు. స్థానిక స్వచ్ఛంద సంస్థలు, అధికారులు, గ్రామపంచాయతీ సహకారంతో కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు వివరించారు.

ముందుగా గణపతి పూజ నిర్వహించారు. అనంతరం శ్రీ సీతారామచంద్రస్వామివారికి, గోదావరి మాతకు అష్టోత్తర శతనామార్చనలు నిర్వహించి హారతులు సమర్పించారు. అనంతరం రామవజ్జల రవికుమార్ దంపతులు, పీవీఎస్ఎన్ రెడ్డి దంపతులు గోదావరి మాతకు ప్రసాదం సమర్పించారు.

కార్యక్రమంలో సత్యప్రసాద్ శర్మ, వీరభద్ర శర్మ, చంద్రశేఖర శర్మ, రామాచార్యులు, తేజాశర్మ, శివ, సత్యనారాయణరెడ్డి, నరసింహ శర్మతో పాటు అధిక సంఖ్యలో భక్తుల



హెచ్‌సీఏ అండర్16 టోర్నమెంట్‌కు చేతన అకాడమీ నుంచి ఆరుగురు క్రికెటర్ల ఎంపిక

భద్రాచలం (డిడీ 9 వార్త), సెప్టెంబర్ 5:

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న అండర్16 ఇంటర్ స్కూల్ క్రికెట్ టోర్నమెంట్‌కు ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్టు నుంచి భద్రాచలానికి చెందిన చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీకి చెందిన ఆరుగురు యువ క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈ టోర్నమెంట్‌కు ఎంపికైన వారిలో ప్రసన్న కుమార్, ఉజ్వల్ గణేష్, సాయి కిశోర్, చైతన్య సాయి, దీపక్ నాయక్, ధీరాజ్ ఉన్నారు.

ఈ సందర్భంగా అకాడమీ కోచ్ శరణ్ తేజ మాట్లాడుతూ, తమ అకాడమీ నుంచి ఇంతమంది క్రీడాకారులు హెచ్‌సీఏ టోర్నమెంట్‌కు ఎంపిక కావడం గర్వకారణమన్నారు. ఆటగాళ్లు క్రమం తప్పకుండా చేస్తున్న కఠిన సాధన వల్లే ఈ ప్రతిభ సాధ్యమైందని తెలిపారు. రాబోయే పోటీల్లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి ఉమ్మడి జిల్లా కీర్తిని చాటాలని ఆకాంక్షించారు. యువ క్రికెటర్ల ప్రతిభను గుర్తించి ఎంపిక చేయడంపై అకాడమీ నిర్వాహకులు, తల్లిదండ్రులు, స్థానిక క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు. టోర్నమెంట్‌లో రాణించనున్న క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.







అశ్వరావుపేట డివో ఆఫీసులోరైతులకు ఆయిల్‌పామ్ మొక్కల పంపిణీ...

- **ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు మెరుగైన ఆదాయం..**
- **మొక్కలు పంపిణీ చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ...**
- **అనంతరం పామాయిల్ ఫ్యాక్టరీ పరిశీలించిన మంత్రి**

అశ్వారావుపేట:సెప్టెంబర్06 (డిడి 9 వార్త)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ప్రాంతంలో ఆయిల్‌పామ్ సాగును మరింత విస్తరించడంతో పాటు రైతులను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా అశ్వారావుపేట ఆయిల్‌పామ్ డివిజనల్ కార్యాలయంలో రైతులకు ఆయిల్‌పామ్ మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ కార్యక్రమంలో పాల్గొని రైతులకు ఆయిల్‌పామ్ మొక్కలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులతో మాట్లాడి ఆయిల్‌పామ్ సాగు పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, సాగుకు అవసరమైన సాంకేతిక సహకారం, మొక్కల లభ్యత, పంట దిగుబడి, మార్కెటింగ్ తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. రైతులకు అవసరమైన సహకారం అందించేందుకు ప్రభుత్వం, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఆయిల్‌పామ్ సాగుకు ప్రోత్సాహం

అశ్వారావుపేట నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఆయిల్‌పామ్ సాగుకు అనుకూలమైన వాతావరణ పరిస్థితులు ఉండటంతో రైతులు ఈ పంట వైపు ఆసక్తి చూపుతున్నారు. సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ వాణిజ్య పంటగా ఆయిల్‌పామ్ సాగు విస్తరిస్తే రైతుల ఆదాయాన్ని పెంచుకునే అవకాశం ఉంటుందని అధికారులు రైతులకు వివరిస్తున్నారు.

ఆయిల్‌పామ్ మొక్కలను నాటినప్పటి నుంచి వాటి సంరక్షణ, నీటి యాజమాన్యం, ఎరువుల వినియోగం, తెగుళ్ల నివారణ, పంట నిర్వహణ వంటి అంశాల్లో రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని మంత్రి సూచించారు. రైతులు వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని తెలిపారు.

రైతులతో మంత్రి ముఖాముఖి

మొక్కల పంపిణీ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులతో నేరుగా మాట్లాడారు. ఆయిల్‌పామ్ సాగులో రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. మొక్కలు నాటే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సాగు నిర్వహణ, దిగుబడి తదితర అంశాలపై రైతులతో చర్చించారు.

అశ్వారావుపేట ప్రాంతంలో ఆయిల్‌పామ్ సాగుకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా అధికారులు కృషి చేయాలని మంత్రి సూచించారు. రైతులకు అందుబాటులో ఉండే విధంగా సాంకేతిక సలహాలు, అవసరమైన మార్గదర్శకాలను అందించాలని అధికారులను ఆదేశించారు.

పామాయిల్ ఫ్యాక్టరీని పరిశీలించిన వ్యవసాయమంత్రి...

రైతులకు ఆయిల్‌పామ్ మొక్కల పంపిణీ అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అశ్వారావుపేటలోని పామాయిల్ ఫ్యాక్టరీని పరిశీలించారు. ఫ్యాక్టరీలో జరుగుతున్న ఆయిల్‌పామ్ గెలల సేకరణ, ప్రాసెసింగ్, నూనె తయారీ తదితర ప్రక్రియలను పరిశీలించారు.

ఫ్యాక్టరీ నిర్వహణకు సంబంధించిన అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్న మంత్రి.. రైతుల నుంచి సేకరిస్తున్న ఆయిల్‌పామ్ గెలల వివరాలు, ప్రాసెసింగ్ ప్రక్రియ, ఫ్యాక్టరీ సామర్థ్యం తదితర అంశాలపై ఆరా తీశారు. రైతులకు పామాయిల్ పరిశ్రమతో ఉన్న అనుసంధానం, పంటకు సంబంధించిన మార్కెటింగ్ వ్యవస్థ తదితర అంశాలను కూడా పరిశీలించారు.

రైతు ప్రయోజనాలే లక్ష్యం

అశ్వారావుపేట ప్రాంతంలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణతో రైతులకు, పామాయిల్ పరిశ్రమకు పరస్పర ప్రయోజనం కలిగే అవకాశం ఉంది. రైతులు ఉత్పత్తి చేసే ఆయిల్‌పామ్ గెలలను సకాలంలో సేకరించి ప్రాసెసింగ్ చేయడం ద్వారా రైతులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు.

రైతులకు నాణ్యమైన ఆయిల్‌పామ్ మొక్కలు అందించడం, సాగుపై సాంకేతిక అవగాహన కల్పించడం, పంట ఉత్పత్తి అనంతరం మార్కెటింగ్‌కు అవసరమైన సదుపాయాలు కల్పించడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి సూచించారు.

ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ

ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొని రైతులతో మాట్లాడారు. నియోజకవర్గంలో ఆయిల్‌పామ్ సాగుకు రైతుల నుంచి మంచి స్పందన ఉందని తెలిపారు. ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అశ్వారావుపేట నియోజకవర్గంలోని రైతులకు అవసరమైన ఆయిల్‌పామ్ మొక్కలు, సాగు సాంకేతికత, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, ఇతర సౌకర్యాలు అందేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

అధికారులకు మంత్రి సూచనలు

అశ్వారావుపేట ప్రాంతంలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు ఉన్న అవకాశాలను పరిశీలించి రైతులకు అవసరమైన మార్గదర్శకాలు అందించాలని మంత్రి అధికారులకు సూచించారు. కొత్తగా ఆయిల్‌పామ్ సాగు చేపట్టే రైతులకు మొక్కల సంరక్షణ, సాగు పద్ధతులు, నీటి వినియోగం, ఎరువుల యాజమాన్యం తదితర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు.

ఈ కార్యక్రమంతో అశ్వారావుపేట ప్రాంతంలోని ఆయిల్‌పామ్ రైతుల్లో ఉత్సాహం నెలకొంది. ప్రభుత్వం నుంచి అందుతున్న ప్రోత్సాహాన్ని ఉపయోగించుకుని ఆయిల్‌పామ్ సాగును విస్తరించేందుకు మరింత మంది రైతులు ముందుకు రావాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వ్యవసాయ, ఉద్యానవన, ఆయిల్‌పామ్ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సోనాలలో ఆదివాసీ కమిటి ఎన్నికలు

- **ఆదివాసీ సంక్షేమపరిషత్ రాష్ట్ర కమిటి. మరియు జిల్లా కమిటి ఆధ్వర్యంలో ఎన్నుకోబడింది**
- **ఆదివాసీ సంక్షేమ పరిషత్ సోనాల మండల కమిటీ ఎన్నిక విజయవంతం**

ఆదిలాబాద్ జిల్లా: సోనాల మండలం: సెప్టెంబర్ 06: (డిడి 9 వార్తా న్యూస్):

ఆదిలాబాద్ జిల్లా సోనాల మండలంలో ఆదివారంనిర్వహించిన ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదివాసీ నాయకులు గౌరవ అధ్యక్షులు మడవి భీంపూర్, ఉపాధ్యక్షులు సిడం మహేష్, అధ్యక్షులు జుగ్నాక్ మారుతీ, ప్రధాన కార్యదర్శి మెస్రం దత్తు, కార్యదర్శులు కుంరా మాణిక్ రావు, బుర్కే రాందాస్,సంయుక్త కార్యదర్శులు కుంరా జలపతి, దుర్కె వేంకట్రావు, కోశాధికారి ఆత్రం తులసిరాం,సలహాదారులుఆత్రం గంగాధర్, కమిటీ సభ్యులు సిడం పుష్పోతం, తొడసాం భీంరావ్, రైసిడం జాకెష్,ఈ కార్యక్రమంలోకొమురంభీం జిల్లా అధ్యక్షులు మాడవి మనోహర్, ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిడందం ,ఉపాఅధ్యక్షులు తురం చందర్సింగ్,ఎ యూ ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెస్రం నిల్కంట్ ,ఆత్రం గంగాధర్, తొడసాం మారుతీ, సోయం చందపల్లి సార్మేడి, కోరేంగా సోనీరావు, తొడసాం లక్ష్మన్ సార్మేడి, మెస్రం భూమన్న గుంవంత్రావు, పాల్గొన్నారు



ఘనంగా శబరిమాత అఖండ జ్యోతి

- **కనుగుట్ట గ్రామంలో జరుగుతున్న అఖండ జ్యోతి కార్యక్రమంలో పాల్గొన్న బోథ్ మాజీ ఏం పి పి తుల శ్రీనివాస్**
- ***శ్రీ శ్రీ శ్రీ పరమాంస సచ్చిదానంద సద్గురు శ్రీ శబరి మాతాజీ అఖండ అక్షయ శుభాశీస్సులతో కనుగుట్ట గ్రామంలో జరుగుతున్న అఖండ జ్యోతి కార్యక్రమం**
- **పాల్గొన్న బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ ఆశ్రమానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.**

ఆదిలాబాద్ జిల్లా: బోథ్ మండలం: సెప్టెంబర్ 06 (డిడి 9 వార్తా న్యూస్)

బోథ్ మండలంలోని కనుగుట్ట గ్రామంలో పూజ కార్యక్రమం ఉద్దేశిస్తూ శ్రీ తుల శ్రీనివాస్ మాట్లాడుతూ కనుగొట్టా గ్రామంలో జరుగుతున్న అఖండ జ్యోతి కార్యక్రమం ఎంతో గొప్పదని ప్రజలందరూ ఐకమత్యంగా ఉండి అమ్మవారి సేవలో పాల్గొనడం నిజంగా గర్వించదగ్గ విషయమని తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో తాను కూడా భాగమైనందుకు ఆశ్రమ కమిటీ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూనే చివరి రోజు భక్తుల సౌకర్యార్థం ఆశ్రమానికి వచ్చే వారికి అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తానని తెలియజేయడం జరిగింది. ఆశ్రమానికి శీనన్న చేస్తున్నటువంటి సేవలను గుర్తించి ఆత్మ కమిటీ నిర్వాహకులు అన్నగారిని సన్మాన పత్రాన్ని సమర్పించి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిప్పలదరి మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి గారు కౌటా సర్పంచ్ స్వామి గారు బోట్ విడిసి అధ్యక్షులు అల్లకొండ పోతన్న బోథ్ మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్ గ పాల్గొన్నారు.



ముగిసిన తీజ్ ఉత్సవాలు


- **శ్రీ శిఖర్ కైలాష్ టేకిడిలో గోశాల వద్ద శ్రీ సంత్ లింబాజీ మహారాజ్ ఆధ్వర్యంలో తీజ్ సంబరాలు**
- **ఆడపచుల ఆటపాటలతో ఆకాశమే అద్దుగా ఆనందుత్సవాలా మధ్యపచ్చని తీజ్**

ఆదిలాబాద్ జిల్లా: బోథ్ మండలం సెప్టెంబర్ 06: (డిడి 9 వార్తా న్యూస్)

బోథ్ మండలం లోని నిగిని, కైలాస్ టెకిడి, శివాలయములో బుట్టలకు ప్రత్యేక పూజలు చేసి తీజ్ పండగ గురించి ప్రసంగిస్తూ మీరు చేసిన మీపూజలు మీకుటుంబాల లోసుఖ సంతోషాలు నిండి మీకోరికలు నెరవేరాలని ఆమహదేవుని కృప మీపై ఎల్లవేళలా ఉండాలని వేడుకుంటూ సమీప ములోని కోనేరులో శ్రీ లింబాజీ మహారాజ్ దంపతులూ ఇద్దరు కలిసి నీమజ్జనం చేసినారు ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు







ఉత్తమ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం చేసిన ఆదివాసులు

- **పట్నాపూర్ ఆశ్రమ పాఠశాలలో పని చేస్తూ ఎస్సిఆర్పి గా విధులు నిర్వహిస్తున్న జీడిపల్లి గ్రామానికి చెందిన రాయిసిడం నాగోరావ్ ఉపాధ్యాయులు**

ఆదిలాబాద్ జిల్లా : బోథ్ మండలం : సెప్టెంబర్:06 (డిడి9 వార్త న్యూస్)

ఈరోజు ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పట్నాపూర్ ఆశ్రమ పాఠశాలలో పని చేస్తూ ఎస్సిఆర్పి గా విధులు నిర్వహిస్తున్న జీడిపల్లి గ్రామానికి చెందిన రాయిసిడం నాగోరావ్ విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నిన్న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఐటిడిఏ పిఓ ఉట్నూర్ గారిచే అవార్డు అందుకున్న సందర్భంగా వారికి రాయి సెంటర్ ఆధ్వర్యంలో ప్రజలు ఘనంగా సన్మానించడం జరిగింది

ఈసందర్భంగా న్యాయవాది పంద్రం శంకర్ మాట్లాడుతు విరు సాధించిన విజయం విరికే పరిమితం కాకుండా సమాజం లో ఎంతో మంది యూవతకు దీక్షచిలా నిలుస్తుంది ఈ పురస్కారం వారి ప్రతిభకు దక్కిన నిజమైన గౌరవం భవిష్యత్తులో విరు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సమాజానికి మరింత కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని అకాక్షించారు ఈ కార్యక్రమంలో పట్నాపూర్ రాయిసెంటర్ సర్మేడి ఆడేం భీంరావ్ గంగారాం ఉద్యోగ సంఘం అధ్యక్షులు తోడషం భూమన్న నైతం జైతు రిటైర్డ్ ఉద్యోగులు మండాడి నాగోరావ్ కోవా వెంకట్ రావు మండాడి శంబు కరాత్వదా సర్పంచ్ దుర్వ విశ్వేశ్వర్ రావ్ అందుర్ సర్పంచ్ పెందూర్ పృథ్వీ నాగపూర్ సర్పంచ్ మాడవి దేవురావు చింతగూడ సర్పంచ్ ఆత్రం కేశవ్ నాయక పోడ్ సంఘం నాయకులు రామేల్లి భోజన్న శంకర్ మాజీ సర్పంచ్ తొడసం గోపాల్ ఆయా గ్రామాల పటేల్ దేవరి బంక గంగయ్య మహేష్ ప్రజలు పాల్గొన్నారు

శబరిమాత ఆశీస్సులతో ప్రజలకు సుఖశాంతులు కలగాలి

- **బోథ్ మండలంలోని కనుగుట్ట గ్రామంలో శ్రీ శబరిమాత ఆశ్రమంలో శ్రావణ మాసం సందర్భంగా నిర్వహించిన అఖండ జ్యోతి**
- **కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ పాల్గొన్నారు.**

ఆదిలాబాద్ జిల్లా : బోథ్ మండలం సెప్టెంబర్:06 (డిడి9 వార్త న్యూస్)

ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని కనుగుట్ట గ్రామంలో శబరి మాత ఆశ్రమంలో పూజలు నిర్వహించారు

ఈ సందర్భంగా మాజీ ఎంపీ సోయం బాపూరావు, మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మాజీ జడ్పీటీసీ గోకా గణేష్‌రెడ్డిలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి శబరిమాత ఆశీర్వాదం తీసుకున్నారు.

అనంతరం శబరిమాత ఆశ్రమం వద్ద ఆడే గజేందర్ అందించిన రూ.5 లక్షల నిధులతో నిర్మించిన నూతన షెడ్‌ను ప్రారంభించారు. భక్తులకు, ఆశ్రమానికి ఈ షెడ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ.. శబరిమాత భక్తి, విశ్వాసం, సహనం, త్యాగానికి ప్రతీక అని అన్నారు. శ్రీరాముడి కోసం ఎన్నో సంవత్సరాలు ఎదురుచూసి, అపారమైన భక్తితో స్వామి వారిని సేవించిన శబరిమాత జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు.

శబరిమాత ఆశీస్సులతో ప్రజలందరి జీవితాల్లో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. శ్రావణ మాసంలో అఖండ జ్యోతి వెలిగించడం ఎంతో పవిత్రమైన కార్యక్రమమని, ఆ జ్యోతి వెలుగు ప్రతి ఇంటా నిండాలని, ప్రతి కుటుంబంపై శబరిమాత కరుణాకటాక్షాలు ఉండాలని కోరుకున్నారు. శబరిమాత ఆశ్రమం మరింత అభివృద్ధి చెంది, భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆకుల అనిత రాజేందర్ బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి చంటి, బోథ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగయ్య, డీసీసీ ప్రధాన కార్యదర్శి పోశెట్టి, కార్యదర్శి వినయ్, జిల్లా ఉప సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు అరుణ్ రెడ్డి, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోత రెడ్డి, బోథ్ మాజీ ఎంపీటీసీ చట్ల ఉమేష్, బోథ్ మండల అధ్యక్షులు భోజన్న, సోనాల మండల అధ్యక్షులు గాజుల పోతన్న, నక్కలవాడ సర్పంచ్ నవీన్, మర్లపెళ్లి ఉప సర్పంచ్ రమేష్,తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు రెడ్డి, అచ్యుత్ రెడ్డి, దినేష్, నాయుడి రవి,బుచన్న, రవి, శంషుద్దీన్, ఆశన్న, భోజన్న, రాములు, రమేష్, ఎల్లయ్య, రాజేందర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



జగదాంబ, సేవాలాల్ ఆలయాలను దర్శించిన మల్యాల కరుణాకర్

డిడి9 వార్త గుడిహత్నూర్:

మండలంలోని గురుజా గ్రామస్తుల ఆహ్వానం మేరకు డీసీసీ ప్రధాన కార్యదర్శి మల్యాల కరుణాకర్ జగదాంబ ఆలయాన్ని సందర్శించారు. గ్రామస్తులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. సమస్యలను డీసీసీ అధ్యక్షుడు డా. నరేష్ జాదవ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం జగదాంబ అమ్మవారి, సేవాలాల్ మహారాజ్ ఆలయాలను దర్శించుకుని ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాల కోసం ప్రార్థించారు. కార్యక్రమంలో రాథోడ్ గణేష్, దుబ్బాక నరేష్, సిడం శంకర్, బాలు శంకర్ తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.






ఆర్మూర్ జాతీయ రహదారిపై
తప్పిన పెను ప్రమాదం

- వినాయక విగ్రహానికి తగిలి తెగిపడ్డ 11 కేవీ వైర్లు

నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 06డీడీ9 వార్త):



ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని 43వ నంబర్ జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం భయాందోళనకర వాతావరణం నెలకొంది. గణేష్ ఉత్సవాల వేళ కోరుట్ల నుంచి కామారెడ్డికి భారీ వినాయక విగ్రహాన్ని వాహనంపై తరలిస్తుండగా ఊహించని రీతిలో విద్యుత్ తీగలు తగిలి తెగిపడటంతో వాహనదారులు, స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రయాణ మార్గంలో తక్కువ ఎత్తులో ఉన్న 11 కేవీ హైవోల్టేజ్ విద్యుత్ తీగలు విగ్రహం పైభాగానికి తగలడంతో ఒక్కసారిగా వైర్లు తెగిపడ్డాయి. ఈ పరిణామంతో వాహనం బ్యాలెన్స్ తప్పి దానిపై ఉన్న భారీ వినాయక విగ్రహం జాతీయ రహదారిపై నేలకొరిగింది. తెగిన విద్యుత్ తీగలు రహదారిపై వెళ్తున్న ఇతర వాహనాలపై పడటంతో అక్కడ ఉన్న స్థానికులు, ప్రయాణికులు ప్రాణభయంతో పరుగులు తీశారు. వెంటనే విద్యుత్ సరఫరా ఆగిపోవడంతో పెను ప్రమాదం తృప్తిలో తప్పినట్లయింది. ఒకవేళ కరెంట్ సరఫరా కొనసాగి ఉంటే పదుల సంఖ్యలో ప్రాణనష్టం జరిగి ఉండేదని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాద ధాటికి జాతీయ రహదారిపై వాహనాలు నిలిచిపోయి కిలోమీటర్ల మేర తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దారు. విద్యుత్ శాఖ అధికారులను రప్పించి, సిబ్బంది సహాయంతో రోడ్డుపై పడి ఉన్న తీగలను అత్యంత సురక్షితంగా తొలగించారు. అనంతరం రోడ్డుపై పడిన విగ్రహాన్ని పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. రాబోయే రోజుల్లో వినాయక విగ్రహాలను తరలించే నిర్వాహకులు, వాహనదారులు విద్యుత్ తీగల ఎత్తును, వెళ్లే మార్గాలను ముందుగానే క్షుణ్ణంగా పరిశీలించి తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.


కాంగ్రెస్ హామీలన్నీ నీటిమూటలే :
గణేష్ బిగాల ధ్వజం


- నిజామాబాద్‌లో ఆటో కార్మికుల నిరసన ర్యాలీ

నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 06డీడీ9 వార్త):



అధికారంలోకి వచ్చేందుకు ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చి, తీరా గెలిచాక ప్రజలను, కార్మికులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వైఖరిపై బీఆర్ఎస్ సమరశంఖం పూరించింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసన హోరులో భాగంగా నిజామాబాద్ నగరం గులాబీమయమైంది. కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలను నిలదీస్తూ నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల నేతృత్వంలో ఆదివారం ఆటో కార్మికులు భారీ నిరసన ర్యాలీతో కదం తొక్కారు. నగరంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో ఆటో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల మాట్లాడుతూ కాంగ్రెస్ తెచ్చిన అతుకుల బొంత నిర్ణయాల వల్ల ఆటో కార్మికుల బతుకులు ఛిద్రమయ్యాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సరైన ఉపాధి లేక, కుటుంబ పోషణ భారమై నిత్యం తిండికి కూడా ఇబ్బందులు పడుతూ పలువురు ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా ఈ ప్రభుత్వానికి కనీసం చలనం లేకపోవడం దారుణమన్నారు. ఎన్నికల సమయంలో ఆటో కార్మికులకు ఏడాదికి ₹12,000 ఇస్తామని ఆశచూపి ఓట్లు దండుకున్న కాంగ్రెస్, ఇప్పటివరకు రూపాయి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. ఇప్పటివరకు ఒక్కో ఆటో డ్రైవర్‌కు ప్రభుత్వం ₹36,000 బకాయి పడిందని, ఆ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్సు పథకంతో రోడ్డున పడ్డ ఆటో కార్మికులను ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి నెలకు ₹3,000 చొప్పున జీవనభృతి చెల్లించాలని స్పష్టం చేశారు. కేసీఆర్ పాలనలో రవాణా వాహనాలకు రోడ్డు టాక్స్ మినహాయింపు ఇచ్చి కొండంత అండగా నిలిచామని, కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆ నిబంధనలను గాలికొదిలేసి కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం ఆటో కార్మికులే కాకుండా రైతులు, మహిళలు, నిరుద్యోగ యువతను రేవంత్ ప్రభుత్వం దారుణంగా వంచించిందని విమర్శించారు. ₹2,000 పింఛన్‌ను ₹4,000 చేస్తామని, షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి కింద తులం బంగారం ఇస్తామని చెప్పి ఇప్పుడు మొహం చాటేశారని దుయ్యబట్టారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం పోరాడే ఏకైక శక్తీ, నాయకుడు కేసీఆర్ మాత్రమేనని, ఆటో కార్మికుల సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం ఆపేది లేదని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే దిగివచ్చి కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ దండు నీతు కిరణ్ శేఖర్, నగర అధ్యక్షుడు సిర్ప రాజు, మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, ఆటో కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.





తగ్గెల్లి లో అర్ధరాత్రి ఇసుక మాఫియా తెగింపు

- తగ్గెల్లి లో అర్ధరాత్రి ఇసుక మాఫియా తెగింపు
- రెవెన్యూ, పోలీస్ సిబ్బందిపై దౌర్జన్యం..
- బైక్ తాళాలు గుంజుకుని హంగామా
- ఒక కానిస్టేబుల్‌కు కాలుకు గాయం !
- పంట చేల్లో వైపుకు డోలీజార్ తరలింపు
- ఆగస్టు 14న పట్టుకున్న వాహనం ఏమైంది?
- తహసీల్దార్ అజ్మత్ నవాజ్ గోప్యతపై సర్వత్రా అనుమానాలు !

బోధన్, నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 06డీడీ9 వార్త):

సాలూర మండలంలో అక్రమ ఇసుక మాఫియా ఆగడాలు తీవ్ర రూపం దాల్చాయి. అక్రమ రవాణాను అడ్డుకోబోయిన రెవెన్యూ, పోలీస్ సిబ్బందిపై కొందరు వ్యక్తులు దౌర్జన్యానికి దిగడమే కాకుండా, అధికారులను భయ భ్రాంతులకు గురిచేసిన ఘటన శనివారం అర్ధరాత్రి తీవ్ర కలకలం రేపింది. తగ్గెల్లి వద్ద మంజీరా నది పరివాహక ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో సాలూర రెవెన్యూ ఇన్ స్పెక్టర్ శంకర్ ఆధ్వర్యంలో సిబ్బంది అర్ధరాత్రి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఇసుకను నింపుతున్న ఒక ట్రాక్టర్ డోజార్‌తో పాటు, ఇసుకను తరలిస్తున్న బొలెరో వాహనాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వాహనాలను తరలించకుండా సుమారు 20 మందికి పైగా ఉన్న ఇసుక మాఫియా సభ్యులు రెవెన్యూ సిబ్బందిని చుట్టుముట్టి అడ్డుకున్నారు. ఆర్ఐ శంకర్ సమాచారంతో అక్కడికి చేరుకున్న ఇద్దరు నైట్ ప్యాట్రోలింగ్ కానిస్టేబుళ్లను సైతం మాఫియా లెక్కచేయలేదు. అధికారుల విధులకు ఆటంకం కలిగిస్తూ, పోలీస్ ద్విచక్ర వాహనం తాళాలను లాక్కున్నారు. ఆర్ఐ స్వాధీనం చేసుకున్న ప్రదేశం నుంచి ట్రాక్టర్ డోజార్‌ను సమీపంలోని పంట చేన్లలో వైపు కు దౌర్జన్యంగా తరలించుకుపోయారు. ఈ క్రమంలో ఒక కానిస్టేబుల్‌కు కాలుకు గాయమైనట్లు సమాచారం.

కేసుల హెచ్చరికతో దారికి వచ్చి.. మళ్లీ రచ్చ !

ఆగ్రహించిన రెవెన్యూ అధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించడంతో, సుమారు అర గంట తీవ్ర ఉద్రిక్తతల అనంతరం డోజార్‌ను తిరిగి తీసుకువచ్చారు. అనంతరం వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించాల్సి ఉండగా, తహసీల్దార్ కార్యాలయం వద్దే ఉంచాలంటూ మాఫియా సభ్యులు మళ్లీ అడ్డు పడి ఒత్తిడి తెచ్చారు.



తహసీల్దార్ వైఖరిపై తీవ్ర అనుమానాలు

కాగా, గత నెల 14న కూడా ట్రాక్టర్ డోజార్‌ను ఆర్ఐ తగ్గెల్లి మంజీరా వద్ద నిబంధనలకు విరుద్ధంగా ఇసుక నింపుతుండగా పట్టుకున్నారు. అయితే, ఆ వాహనాన్ని ఇప్పటి వరకు తహసీల్దార్, పోలీస్ కార్యాలయాలకు తరలించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అసలు ఆ వాహనం ప్రస్తుతం ఎక్కడ ఉందో, దానిపై ఏం చర్యలు తీసుకున్నారో చెప్పకుండా తహసీల్దార్ అజ్మత్ నవాజ్ గోప్యత పాటించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. క్రిందిస్థాయి అధికారులు ప్రాణాలకు తెగించి అక్రమ ఇసుక వాహనాలను పట్టుకుంటే, పట్టుబడిన వాహనాలు పదే పదే పట్టుబడితే తహసీల్దార్ నామమాత్రపు జరిమానాలతో సరిపెట్టి వదిలివేస్తున్నారనే ప్రజలు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. అధికారుల ఉదాసీనత వల్లే ఇసుక మాఫియా ఈ స్థాయిలో బరితెగించి, ఏకంగా చట్టాన్ని పరిరక్షించే అధికారుల పైనే దాడులు చేసే స్థాయికి చేరిందని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించి నిష్పాక్షిక విచారణ జరిపించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై తహసీల్దార్ అజ్మత్ నవాజ్‌ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.









ప్రజా ప్రభుత్వంలో యువతకే ప్రాధాన్యత

- వేయి రోజుల పాలనలో 70 వేల ఉద్యోగాల భర్తీ
- డిసిసి అధ్యక్షుడు నగేష్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముత్యాల సునీల్ కుమార్
- భీంగల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ, సభ

నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 06డీడీ9 వార్త):





తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వేయి రోజుల పాలనలోనే యువత సంక్షేమానికి పెద్దపీట వేసిందని, పదేళ్ల నిరుద్యోగాన్ని తరిమికొడుతూ తొలి ఏడాదే 70 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసిందని డిసిసి అధ్యక్షుడు నగేష్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ తెలిపారు. ఆదివారం భీంగల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ, అనంతరం సహస్ర ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సభ కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. సంక్షేమం, అభివృద్ధి మంత్రంతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. యువత కోసం ఉద్యోగాలు, స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, విద్య, క్రీడలు, పారిశ్రామిక అవకాశాలు వంటి వివిధ రంగాల్లో ప్రభుత్వం అనేక విప్లవాత్మక కార్యక్రమాలను చేపట్టిందని వివరించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నియామక ప్రక్రియను వేగవంతం చేస్తూ 2024 డీఎస్సీ ద్వారా 11,062 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడంతో పాటు మొత్తం 70 వేలకు పైగా ఉద్యోగాలను అందించామని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను పారదర్శకంగా ప్రక్షాళన చేసి గ్రూప్1, గ్రూప్2, గ్రూప్3 వంటి నియామక పరీక్షలను అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని వివరించారు.

పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా చదువు, నైపుణ్యం, ఉద్యోగం దిశగా విద్యార్థులను తీర్చిదిద్దే లక్ష్యంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. అలాగే క్రీడాకారులలోని ప్రతిభను వెలికితీసి అంతర్జాతీయ స్థాయి అవకాశాలు కల్పించేందుకు యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీకి ప్రాధాన్యం ఇచ్చామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఐటీ ఐలను అధునాతన సాంకేతిక కేంద్రాలుగా తీర్చిదిద్ది యువతకు నూతన నైపుణ్య శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. యువత కేవలం ఉద్యోగాలు కోరుకునే వారిగానే కాకుండా ఇతరులకు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదిగేలా ప్రోత్సహించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాల యువతకు స్వయం ఉపాధి కోసం ₹3 లక్షల వరకు సబ్సిడీ రుణాలు అందిస్తున్నామని, ఈ పథకానికి బడ్జెట్‌లో ₹5,800 కోట్లు కేటాయించామని చెప్పారు. అంతేకాకుండా ఐటీ, బ్యాంకింగ్ రంగాల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తూ యూత్ సర్వీసెస్ ఆధ్వర్యంలో జాబ్ మేళాలు, కెరీర్ అండ్ స్కిల్ డే వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యువతే తెలంగాణ భవిష్యత్తు అని, వారి సమగ్ర వికాసానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అపహరణకు గురైన బాలుడి లభ్యం

- 24 గంటల్లోనే కేసు ఛేదించిన పోలీసులు!
- భార్యాభర్తల అరెస్ట్.. సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగింత
- పోలీస్ బృందాలను అభినందించిన సీపీ

నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 06డీడీ9 వార్త):

నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలోని మాతా శిశు సంరక్షణ కేంద్రం నుంచి అపహరణకు గురైన రెండున్నర ఏళ్ల చిన్నారి వేదాంష్ ఉదంతం సుఖాంతమైంది. ఆస్పత్రికి వచ్చిన వారిపై నిఘా ఉంచి, మాయమాటలతో పసివాడిని ఎత్తుకెళ్లిన కిడ్నాపర్ల ఆటను నిజామాబాద్ పోలీసులు కేవలం 24 గంటల్లోనే కట్టడి చేశారు. రాత్రింబవళ్లు శ్రమించి బాలుడిని క్షేమంగా రక్షించి, కన్నీరుమున్నీరవుతున్న తల్లిదండ్రుల ఒడికి చేర్చారు. శనివారం ఉదయం ఆస్పత్రి ప్రాంగణంలో ఉన్న చిన్నారి వేదాంష్‌కు నమ్మబలికి ఇద్దరు వ్యక్తులు అపహరించుకుపోయారు. ఆందోళనకు గురైన తల్లిదండ్రులు వెంటనే పోలీసులను ఆశ్రయించడంతో, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ స్వయంగా రంగంలోకి దిగి ప్రత్యక్ష పర్యవేక్షణ చేపట్టారు. ఘటన తీవ్రత దృష్ట్యా టౌన్I, సీసీఎస్, క్రైమ్, టెక్నికల్ విభాగాలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు తీవ్రతరం చేశారు. ఆస్పత్రి పరిసరాల్లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజ్‌ను అంగుళం అంగుళం జల్లెడ పడుతూ, సెల్ టవర్ డేటా మరియు సాంకేతిక ఆధారాల సహాయంతో కిడ్నాపర్ల కదలికలను పోలీసులు పసిగట్టారు. పోలీస్ బృందాలు విరామం లేకుండా సాగించిన అన్వేషణ చివరకు సంగారెడ్డి జిల్లా దౌల్తాబాద్ గ్రామంలో కొలిక్కి వచ్చింది. అక్కడ చిన్నారిని బందీగా ఉంచినట్లు పక్కా సమాచారం అందుకోవడంతో, సంగారెడ్డి పోలీసుల సహకారంతో మెరుపు దాడి చేసి బాలుడిని క్షేమంగా రక్షించారు. ఈ అపహరణకు పాల్పడిన మేడ్చల్‌కు చెందిన దంపతులు కోతాడి సుజాత, కోతాడి యెల్లంలను నిందితులుగా గుర్తించి కస్టడీలోకి తీసుకున్నారు. రక్షించిన చిన్నారికి వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి, చట్టపరమైన ప్రక్రియల అనంతరం ఆదివారం ఉదయం పోలీస్ కమిషనర్ సమక్షంలో తల్లిదండ్రులకు అప్పగించారు. తమ బిడ్డ తిరిగి క్షేమంగా చేరుకోవడంతో తల్లిదండ్రులు పోలీసులకు కృతజ్ఞతలు తెలుపుతూ భావోద్వేగానికి గురయ్యారు. సమర్థవంతమైన వ్యూహంతో 24 గంటల్లోనే కేసును కొలిక్కి తెచ్చిన అధికారులను, సిబ్బందిని సీపీ ప్రత్యేకంగా అభినందించారు.

ఆలంబనతో 45 మంది అనాథ పిల్లలకు అండ

- **రోటరీ క్లబ్ హైదరాబాద్ మావెరిక్స్, రోజ్ ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త చేయూత**
- **చదువు, పోషణకు నిరంతర సహకారం.. విద్యార్థులకు చెక్కులు, అవసరమైన వస్తువుల పంపిణీ**
- **పాల్గొన్న బోధన్ మున్సిపల్ చైర్‌పర్సన్ పద్మా శరత్ రెడ్డి**

బోధన్, నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 06డీడీ9 వార్త):

తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలిన చిన్నారుల భవిష్యత్తుకు భరోసానిస్తూ హైదరాబాద్ మావెరిక్స్ రోటరీ క్లబ్, రోజ్ ఛారిటబుల్ ట్రస్ట్ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఆలంబన ప్రాజెక్టు ద్వారా మానవతా దృక్పథంతో ముందుకొచ్చిన ఈ సంస్థలు, బోధన్ ప్రాంతానికి చెందిన రోడ్డు ప్రమాదాలు మరియు ఇతర విషాదకర ఘటనల్లో తల్లిదండ్రులను కోల్పోయిన 45 మంది అనాథ పిల్లలకు సహాయం అందించేందుకు ముందుకు వచ్చాయి. ఆదివారం బోధన్ పట్టణంలోని మహాలక్ష్మి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ 45 మంది చిన్నారులను ప్రాజెక్టులోకి అధికారికంగా చేర్చుకున్నారు. హైదరాబాద్ మావెరిక్స్ రోటరీ క్లబ్ నిర్వహిస్తున్న ఈ ఆలంబన ప్రాజెక్టు ద్వారా ఇప్పటికే తెలంగాణవ్యాప్తంగా సుమారు 200 మంది అనాథ పిల్లల చదువు, పోషణ బాధ్యతలను పర్యవేక్షిస్తున్నారు. ఈ పథకం కింద ప్రతి చిన్నారికి ప్రతినెలా అవసరమైన పోషకాహారం, నిత్యావసర సరుకులు, పాఠశాల విద్యా సామాగ్రితో పాటు ఆర్థిక సహాయం అందిస్తూ వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలంబన ప్రాజెక్టు లబ్ధిదారిణి, ప్రస్తుతం నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో నాలుగో సంవత్సరం మెడిసిన్ చదువుతున్న విద్యార్థిని జోషిత తన అనుభవాలను పంచుకుంటూ చిన్నారులకు తీవ్ర స్ఫూర్తినిచ్చారు. తల్లిదండ్రులు లేని సమయాన ఆలంబన ప్రాజెక్టు తనకు అందించిన చేయూత వల్లే డాక్టర్ చదువు పూర్తి చేయగలుగుతున్నానని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బోధన్ మున్సిపల్ చైర్‌పర్సన్ పద్మా శరత్ రెడ్డి మాట్లాడుతూ... అనాథ చిన్నారులను గుర్తించి వారి చదువు, పోషణ బాధ్యతను స్వీకరించడం అత్యంత సేవానిరతికి నిదర్శనమని కొనియాడారు. ఈ అవకాశాన్ని చిన్నారులు సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువులు చదివి విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. బోధన్ మున్సిపాలిటీ తరఫున ఈ ప్రాజెక్టుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. రెంజల్ సర్పంచ్ లలిత మాట్లాడుతూ.. ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలు సమాజంలో ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తాయన్నారు. అనంతరం కొత్తగా ఎంపికైన 45 మంది చిన్నారులకు మున్సిపల్ చైర్‌పర్సన్ పద్మా శరత్ రెడ్డి, రెంజల్ సర్పంచ్ లలిత, పట్టణ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ శరత్ రెడ్డి, ఆలంబన కోఆర్డినేటర్ రమేష్ చంద్ర, రోజ్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ దేవ్ అమర్‌నాథ్, రోటరీ క్లబ్ ప్రతినిధులు కె. అజయ్ కుమార్, ఓంకార్ శ్రీనివాస్ రాజు, అల్లె రమేష్, తూము రవీందర్ రెడ్డి చేతుల మీదుగా ఆర్థిక సహాయం చెక్కులు, స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిళ్లు, తినుబండారాలు అందజేశారు. పిల్లలకు నిరంతరం మానసిక ధైర్యాన్ని, విద్యా మార్గదర్శకత్వాన్ని అందించాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు విజయలక్ష్మి, వి. సతీష్, లక్ష్మీ ప్రసన్న, సూర్య, ఉదయ్, ప్రసాద్‌తో పాటు వంద మందికి పైగా సభ్యులు, చిన్నారులు, వారి తల్లులు పాల్గొన్నారు.







ఎంబీబీఎస్ సీటు సాధించిన వైష్ణవికి ఘన సన్మానం

- **ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సత్కారం**

బోధన్, నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 06డీడీ9 వార్త):

వైద్య విద్య ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ చాటి ఎంబీబీఎస్ సీటు సాధించిన కాంబ్లే వైష్ణవిని బోధన్ డివిజన్ ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఆదివారం బోధన్ పట్టణంలోని గౌడ్స్ కాలనీలో ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాలూర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కాంబ్లే సునంద విఠల్ దంపతుల కుమార్తె వైష్ణవి ఇటీవల విడుదలైన ఫలితాల్లో ఎంబీబీఎస్ సీటు సాధించడంతో కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైష్ణవిని శాలువా, మెమెంటో పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి చదివి వైద్య విద్యలో ప్రవేశం పొంది సమాజానికి, ముఖ్యంగా నిరుపేదలకు సేవ చేసే స్థాయికి ఎదగడం అభినందనీయమని కొనియాడారు. వైష్ణవి సాధించిన విజయం ఎంతో మంది విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ బోధన్ డివిజన్ కన్వీనర్ ఎన్. ఈశ్వర్, కోకన్వీనర్లు నీరడి రవి, ఎం. దేవేందర్, కమిటీ ప్రతినిధులు ఎస్. రాహుల్, దాసరి శ్యామ్, విఠల్, ఇందూర్ సాయిలు, గౌతమ్ కాంబ్లే, చరణ్, గులాబ్, సాగర్, సాయిలు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



నాటు బాంబులతో అడవి పందుల వేట : ముగ్గురి అరెస్ట్

- **పొలాల్లో పేలుడు పదార్థాలు అమర్చితే కఠిన చర్యలు**

బోధన్, నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 06డీడీ9 వార్త):

అడవి పందులను వేటాడేందుకు వ్యవసాయ పొలాల గట్ల వద్ద ప్రమాదకరమైన నాటు బాంబులను అమర్చిన ముగ్గురు వ్యక్తులను బోధన్ రూరల్ పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. సాలంపాడ్ క్యాంపు గ్రామానికి చెందిన ఒక రైతు ఇచ్చిన ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు, నాటు బాంబులు అమర్చిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి మూడు నాటు బాంబులను స్వాధీనం చేసుకున్నారు. బోధన్ మండలం పెంటకుర్దు గ్రామ శివారులోని పంట పొలాల్లో ఈ నెల 4వ తేదీన కొందరు వ్యక్తులు ప్రమాదకర రీతిలో నాటు బాంబులు అమర్చిన విషయాన్ని గమనించిన స్థానిక రైతు వెంటనే రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు పర్యవేక్షణలో ఎస్ఐ రాజశేఖర్, సిబ్బంది విచారణ వేగవంతం చేశారు. సాంకేతిక ఆధారాలు, స్థానిక సమాచారంతో ఈ దారుణానికి ఒడిగట్టిన ఆచన్‌పల్లి గ్రామానికి చెందిన కూలీ ధ్వనమైన మైసయ్య, మేస్త్రీలు మాసరొల్ల దత్తు, ఎరగాదిండ్ల గంగయ్య అలియాస్ గంగాధర్‌లను పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు. స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాలను నిబంధనల ప్రకారం నిపుణుల పరిశీలనకు పంపామని, నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. పంట పొలాల్లో అడవి పందులు లేదా ఇతర వన్యప్రాణుల వేట కోసం నాటు బాంబులు, విద్యుత్ తీగలు అమర్చడం తీవ్రమైన నేరమని బోధన్ ఏసీపీ పి. శ్రీనివాస్ హెచ్చరించారు. ఇటువంటి చర్యల వల్ల పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలు, పశువులు అమాయక ప్రజల ప్రాణాలకు తీవ్ర ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. చేలలో లేదా ఇతర ప్రదేశాల్లో అనుమానాస్పదంగా పేలుడు పదార్థాలు కనిపిస్తే ప్రజలు వాటిని ముట్టుకోకుండా, స్వయంగా నిర్వీర్యం చేసే ప్రయత్నం చేయకుండా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.



విద్యా సేవకు గుర్తింపు..

- **సంగీతకు 'ఎక్సలెన్స్ లీడర్‌షిప్ ఇన్ ఎడ్యుకేషన్' అవార్డు...**
- **విద్యను ఉద్యోగానికి మార్గంగా మాత్రమే కాకుండా.. విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదిగా మలుస్తూ అంకితభావంతో సేవలందిస్తున్న బోధ్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ సంగీత**
- **ప్రతిష్ఠాత్మక "ఎక్సలెన్స్ లీడర్‌షిప్ ఇన్ ఎడ్యుకేషన్" అవార్డు లభించింది.**

ఆదిలాబాద్ జిల్లా:బోధ్ మండలం: సెప్టెంబర్ 06: (డిడి 9 వార్తా న్యూస్)

హైదరాబాద్‌లోని కన్హా శాంతి వనంలో హార్ట్‌ఫుల్‌నెస్ అగ్రికల్చర్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ (హెచ్ ఎ ఆర్ ఐ యూనివర్సిటీ) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని సంగీత అందుకున్నారు.
తాను చదువుకున్న పాఠశాలలోనే ప్రిన్సిపాల్ పని చేస్తున్న ఈ సమయములో అవార్డు రావడం,ఈ ప్రాంత అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు..
ఉపాధ్యాయురాలిగా తన ప్రస్థానంలో విద్యార్థుల చదువుతో పాటు వారి క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, ప్రతిభా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రతి విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ అందించడం, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు.
ప్రిన్సిపాల్‌గా పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం, ఉపాధ్యాయులను సమన్వయం చేసుకుంటూ విద్యా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడంలో తనదైన నాయకత్వాన్ని ప్రదర్శిస్తున్నారు.
'ఒక మంచి ఉపాధ్యాయుడు ఒక విద్యార్థి జీవితాన్ని మార్చగలడు' అన్న నమ్మకంతో విద్యార్థుల ఉన్నత భవిష్యత్తే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సంగీత సేవలను గుర్తించిన హరియూనివర్సిటీ ఈ పురస్కారంతో సత్కరించింది. ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని ప్రిన్సిపాల్ సంగీత తెలిపారు...





మల్లారంలో అక్రమ టేకు కలప స్వాధీనం

- **- ముగ్గురిపై కేసు నమోదు**
- **₹73,210 విలువైన కలప, ఆటో స్వాధీనం**

నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 06డీడీ9 వార్త):

నిజామాబాద్ జిల్లా అటవీ శాఖ పరిధిలోని మల్లారం బీట్, గుండారం చౌరస్తా ప్రాంతంలో అక్రమంగా తరలిస్తున్న భారీ టేకు కలపను అటవీ శాఖ టాస్క్ ఫోర్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా అటవీ శాఖ అధికారి ఆదేశాల మేరకు శనివారం మధ్యాహ్నం నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో ఈ అక్రమ రవాణా గుట్టు రట్టయింది. గుండారం చౌరస్తా వద్ద అనుమానాస్పదంగా కనిపిస్తున్న ఒక ఆటోను టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీ చేయగా, అందులో నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న అటవీ టేకు కలప లభ్యమైంది. స్వాధీనం చేసుకున్న టేకు కలప విలువ మార్కెట్‌లో సుమారు ₹73,210 ఉంటుందని అధికారులు నిర్ధారించారు. కలపతో పాటు రవాణాకు ఉపయోగించిన ఆటో వాహనాన్ని కూడా సీజ్ చేశారు. ఈ అక్రమ రవాణా ఘటనపై స్పందించిన అటవీ శాఖ అధికారులు నిజామాబాద్‌కు చెందిన అబ్రహర్ అలీ ఖాన్, మహమ్మద్ ముక్తార్, సద్దాం షేక్‌లపై చట్టప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు. అటవీ సంపదను అక్రమంగా నరకడం, నిల్వ చేయడం లేదా తరలించడం తీవ్రమైన నేరమని జిల్లా అటవీ శాఖ అధికారి స్పష్టం చేశారు. అటవీ సంపద పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, ఎక్కడైనా అక్రమ రవాణా లేదా విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే సమీప అటవీ అధికారులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఎంబెల్లి శంకర్‌కు ఘన సన్మానం

బోధన్, నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 06డీడీ9 వార్త):

ఇటీవల నిర్వహించిన ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ నిజామాబాద్ జిల్లా స్థాయి ఎన్నికల్లో నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఎంబెల్లి శంకర్‌ను బోధన్ పట్టణ వీరశైవ జంగమ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆదివారం స్థానిక పీఆర్‌టీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ కార్యక్రమంలో సమాజ ప్రతినిధులు, ఉపాధ్యాయులు ఆయనను శాలువా, పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. బోధన్ పట్టణానికి చెందిన వీరశైవ లింగాయత్ సమాజ సభ్యుడైన ఎంబెల్లి శంకర్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల సమాజ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలోని ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు, సమస్యల తక్షణ పరిష్కారానికి నిరంతరం శ్రమించాలని కోరారు. ఉపాధ్యాయుల సంక్షేమంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపు, విద్యారంగ సమగ్ర అభివృద్ధికి తనవంతు కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు సంఘ ప్రముఖులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ రాష్ట్ర నాయకులు, జిల్లా అధ్యక్షులు మరియు న్యాయస్థాన బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు దేశాయ్, పట్టణ లింగాయత్ సమాజ అధ్యక్షుడు, ఏకచక్ర శివాలయాభివృద్ధి కమిటీ చైర్మన్ లక్ష్మణ రావు పటేల్ పాల్గొన్నారు. అలాగే మాజీ కౌన్సిలర్ కర్నే హనుమంతరావు, మాజీ ఏఎంసీ డైరెక్టర్ ఎంబెల్లి గంగారం, జంగమ సమాజం జిల్లా కన్వీనర్ మరియు ఆర్ యుపిపిఎస్ ఉపాధ్యాయ జిల్లా అధ్యక్షుడు పురాణే అజయ్ కుమార్, ఎస్సీ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రవి పటేల్‌తో పాటు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు, సమాజ సభ్యులు, విద్యార్థులు పాల్గొని శంకర్‌కు అభినందనలు తెలిపారు.



పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు అంబెల్లి శంకర్‌కు ఆత్మీయ సత్కారం

- **పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు అంబెల్లి శంకర్‌కు ఆత్మీయ సత్కారం**

బోధన్, నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 06డీడీ9 వార్త):

ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయ సంఘ ఎన్నికల్లో ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఘన విజయం సాధించి ఎన్నికైన అంబెల్లి శంకర్‌ను ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ బోధన్ డివిజన్ ప్రతినిధులు ఆదివారం అత్యంత ఘనంగా సన్మానించారు. బోధన్ పట్టణంలోని పీఆర్‌టీయూ భవనంలో నిర్వహించిన ఈ ప్రత్యేక ఆత్మీయ సమ్మేళనంలో శంకర్‌ను శాలువా, మెమెంటో మరియు పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ నాయకులు మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా పీఆర్‌టీయూ అధ్యక్షుడిగా అంబెల్లి శంకర్ బాధ్యతలు స్వీకరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలోని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల పరిరక్షణకు శంకర్ తనవంతు పోరాటం చేయాలని కోరారు. ఉపాధ్యాయుల సంక్షేమంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, విద్యా ప్రమాణాల పెంపు మరియు విద్యారంగ సమగ్ర అభివృద్ధికి ఆయన మరింతగా సేవలందించి సంఘానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. బాధ్యతాయుతమైన పదవిని చేపట్టిన శంకర్ ఉపాధ్యాయ సమాజానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ముందుండాలని అభిప్రాయపడ్డారు. ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ బోధన్ డివిజన్ కన్వీనర్ ఎన్. ఈశ్వర్, కోకన్వీనర్లు నీరడి రవి, ఎం. దేవేందర్‌లతో పాటు కమిటీ నాయకులు, ప్రతినిధులు ఎస్. రాహుల్, దండు విజయ్, దాసరి శ్యామ్, విఠల్, ఇందూర్ సాయిలు, గౌతమ్ కాంబ్లే, చరణ్, గులాబ్, సాగర్, సాయిలు, సునీల్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



దులీప్ ట్రోఫీ ఫైనల్.. వైభవ్ సూర్యవంశీ దూకుడుకు కళ్లెం వేసిన తెలంగాణ డీజీపీ తనయుడు

- దులీప్ ట్రోఫీ ఫైనల్లో తొలి రోజు ఈస్ట్ జోన్ పూర్తి ఆధిపత్యం
- అజేయ సెంచరీతో అదరగొట్టిన కెప్టెన్ ఇషాన్ కిషన్
- 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ దూకుడుకు బ్రేక్ వేసిన తెలంగాణ డీజీపీ కుమారుడు చామా మిలింద్
- బౌలింగ్‌లో తేలిపోయిన మహ్మద్ సిరాజ్.. భారీగా పరుగులు సమర్పణ
- తొలి రోజు ముగిసేసరికి 4 వికెట్లకు 385 పరుగుల భారీ స్కోర్ చేసిన ఈస్ట్ జోన్

డీడీ9 వార్త :

దులీప్ ట్రోఫీ ఫైనల్లో ఈస్ట్ జోన్ బ్యాటర్లు పరుగుల వరద పారించారు. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో సౌత్ జోన్‌తో జరుగుతున్న ఫైనల్ మ్యాచ్‌లో తొలి రోజు ఆట ముగిసేసరికి ఈస్ట్ జోన్ 4 వికెట్ల నష్టానికి 385 పరుగుల భారీ స్కోరు చేసి పటిష్ఠ స్థితిలో నిలిచింది. కెప్టెన్ ఇషాన్ కిషన్ (111*) అజేయ శతకంతో కదంతొక్కగా, మరోవైపు 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ దూకుడైన ఆటకు తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ కుమారుడు, పేసర్ చామా మిలింద్ కళ్లెం వేశాడు.

టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఈస్ట్ జోన్‌కు ఓపెనర్లు అభిమన్యు ఈశ్వరన్ (72), వైభవ్ సూర్యవంశీ శుభారంభం ఇచ్చారు. ముఖ్యంగా, అందరి దృష్టిని ఆకర్షించిన 15 ఏళ్ల వైభవ్ తనదైన శైలిలో బ్యాటింగ్ చేశాడు. కేవలం 37 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్‌తో 44 పరుగులు చేసి సౌత్ జోన్ బౌలర్లపై ఎదురు దాడికి దిగాడు. సీనియర్ పేసర్ మహ్మద్ సిరాజ్ బౌలింగ్‌ను లక్ష్యంగా చేసుకుని ఒకే ఓవర్లో ఒక సిక్స్, రెండు ఫోర్లతో 14 పరుగులు రాబట్టాడు. సిరాజ్ బౌలింగ్‌లో ఎదుర్కొన్న 12 బంతుల్లోనే మూడు ఫోర్లు, ఒక సిక్స్ బాది అతనిపై పూర్తి ఆధిపత్యం చెలాయించాడు.

అయితే, ప్రమాదకరంగా మారుతున్న వైభవ్ దూకుడుకు సౌత్ జోన్ బౌలర్ చామా మిలింద్ బ్రేక్ వేశాడు. 15వ ఓవర్లో మిలింద్ వేసిన షార్ట్ బంతికి సబ్ స్టిట్యూట్ ఫీల్డర్ తనయ్ త్యాగరాజన్‌కు క్యాచ్ ఇచ్చి వైభవ్ పెవిలియన్ చేరాడు. ఈ మ్యాచ్‌లో సౌత్ జోన్‌కు లభించిన తొలి వికెట్ ఇదే కావడం విశేషం. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన శిఖర్ మోహన్ (85) కూడా అద్భుతంగా రాణించాడు. శతకం దిశగా సాగుతున్న శిఖర్‌ను కూడా మిలింద్ తన షార్ట్ బాల్ వ్యూహంతో పెవిలియన్ చేర్చాడు.ఒకవైపు వికెట్లు పడుతున్నా, కెప్టెన్ ఇషాన్ కిషన్ మాత్రం అద్భుతమైన ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. కుమార్ కుశాగ్ర (63*)తో కలిసి చివరి సెషన్‌లో పరుగుల సునామీ సృష్టించాడు. ఈ ఇద్దరూ ఆఖరి సెషన్‌లో ఒక్క వికెట్ కూడా పడకుండా 25 ఓవర్లలో 139 పరుగులు జోడించారు.

తొలిరోజు ఆటలో సౌత్ జోన్ బౌలర్లు పూర్తిగా తేలిపోయారు. ముఖ్యంగా, స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్ 14 ఓవర్లలో వికెట్ తీయకుండా 96 పరుగులు సమర్పించుకున్నాడు. అతని బౌలింగ్‌లో వేగం కూడా గంటకు 125 కిలోమీటర్లకే పరిమితం కావడం గమనార్హం.త్రిపురాణ విజయ్ 114 పరుగులిచ్చి ఒక వికెట్ తీశాడు. సౌత్ జోన్ బౌలర్లలో 13 ఓవర్లలో 56 పరుగులిచ్చి 2 కీలక వికెట్లు తీసిన చామా మిలింద్ ఒక్కడే కాస్త ప్రభావం చూపగలిగాడు. తొలి రోజు ఆటతీరుతో ఈస్ట్ జోన్ మ్యాచ్‌పై పూర్తి పట్టు సాధించగా, సౌత్ జోన్ రెండో రోజు పుంజుకోవడానికి తీవ్రంగా శ్రమించాల్సి ఉంది.



వైభవ్ సూర్యవంశీపై తిలక్ వర్మ స్లెడ్జింగ్.. అర్ధశతకం చేజార్చుకున్న యువ సంచలనం.. ఫ్యాన్స్ ఫైర్!


- దులీప్ ట్రోఫీ ఫైనల్లో 15 ఏళ్ల వైభవ్‌పై తిలక్ వర్మ స్లెడ్జింగ్
- 44 పరుగుల వద్ద ఔటైన యువ సంచలనం సూర్యవంశీ
- తిలక్ తీరుపై సోషల్ మీడియాలో అభిమానుల అసంతృప్తి
- మరో ఓపెనర్ అభిమన్యు ఈశ్వరన్ మెరుపు అర్ధశతకం (72)

డీడీ9 వార్త :

దులీప్ ట్రోఫీ ఫైనల్లో యువ సంచలనం, 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ మరోసారి తన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. నేడు సౌత్ జోన్‌తో ప్రారంభమైన ఫైనల్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో 44 పరుగులు చేసి అర్ధశతకానికి చేరువలో ఔటయ్యాడు. అయితే, అతను ఔటవడానికి ముందు సౌత్ జోన్ కెప్టెన్ తిలక్ వర్మతో జరిగిన ఓ చిన్న సంఘటన ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తిలక్ వర్మ, వైభవ్‌ను ఉద్దేశించి స్లెడ్జింగ్ చేయగా, ఆ తర్వాత కొద్దిసేపటికే వైభవ్ తన వికెట్ కోల్పోయాడు.

మ్యాచ్ సమయంలో తిలక్ వర్మ.. "ఏంటి యార్ ఈ వైస్ కెప్టెన్" అంటూ వైభవ్‌ను రెచ్చగొట్టేలా మాట్లాడటం వినిపించింది. అయితే, ఈ సంఘటన తర్వాత ఇద్దరు ఆటగాళ్లు నవ్వుతూ కనిపించడంతో దీన్ని సీరియస్‌గా తీసుకోనట్లు అనిపించింది. కానీ, సోషల్ మీడియాలో మాత్రం అభిమానులు తిలక్ తీరును తప్పుబడుతున్నారు. 15 ఏళ్ల కుర్రాడిపై స్లెడ్జింగ్ వ్యూహం అవలంబించడం సరికాదని పలువురు విమర్శలు గుప్పించారు. ఈ స్లెడ్జింగ్ తర్వాత చామ మిలింద్ బౌలింగ్‌లో వైభవ్ ఔటయ్యాడు.

అంతకుముందు వైభవ్ తన ఇన్నింగ్స్‌ను ఎంతో దూకుడుగా ప్రారంభించాడు. భారత సీనియర్ పేసర్ మహమ్మద్ సిరాజ్ బౌలింగ్‌లోనూ అద్భుతమైన షాట్లు ఆడాడు. మొత్తం మీద 5 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 44 పరుగులు సాధించాడు. వైభవ్ దూకుడైన ఆటతీరు మరో ఓపెనర్ అభిమన్యు ఈశ్వరన్‌పైనా ప్రభావం చూపినట్లు కనిపించింది. ఈశ్వరన్ కూడా దూకుడుగా ఆడి 86 బంతుల్లో 10 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 72 పరుగులు చేసి రనౌట్‌గా వెనుదిరిగాడు. వీరిద్దరి భాగస్వామ్యంతో ఈస్ట్ జోన్ తొలి ఇన్నింగ్స్‌లో శుభారంభం చేసింది.



భారత్ చేతిలో ఘోర ఓటమి.. అయినా మేమే బెస్ట్

- మహిళల ఆసియా కప్‌లో భారత్ చేతిలో చిత్తుగా ఓడిన పాకిస్థాన్
- కేవలం 55 పరుగులకే కుప్పకూలిన పాక్ మహిళల జట్టు
- అయినా టోర్నీలో మేమే ఉత్తమ జట్టన్న కోచ్ వహాబ్ రియాజ్
- జట్టు ఎంపికపై కెప్టెన్ సనా మీర్ తీవ్ర అసంతృప్తి.. కోచ్‌తో విభేదాలు
- కెప్టెన్ అభిప్రాయాన్ని తోసిపుచ్చిన కోచ్.. భవిష్యత్తు కోసమే మార్పులన్న వహాబ్

డీడీ9 వార్త :

మహిళల ఆసియా కప్ 2026లో భాగంగా నిన్న భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టు ఘోర పరాజయాన్ని చవిచూసింది. అయితే, ఈ ఓటమి తర్వాత పాక్ మహిళల జట్టు కోచ్ వహాబ్ రియాజ్ చేసిన వ్యాఖ్యలు క్రీడా వర్గాలను విస్తుపోయేలా చేశాయి. టీమిండియా చేతిలో చిత్తుగా ఓడినప్పటికీ, ఈ టోర్నీలో తమ జట్టే అత్యుత్తమమైనదని ధీమా వ్యక్తం చేశాడు.

ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్, భారత బౌలర్ల ధాటికి కేవలం 18.1 ఓవర్లలో 55 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్లు మునీబా అలీ, షావల్ జుల్ఫికర్ మినహా మరే బ్యాటర్ కూడా రెండంకెల స్కోరు చేయలేక పోయారు. భారత బౌలర్లలో శ్రీ చరణి 3, దీప్తి శర్మ 2, ప్రేమ రావత్ 2 వికెట్లతో పాక్ పతనాన్ని శాసించారు. అనంతరం 56 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని టీమిండియా కేవలం 8.4 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. మ్యాచ్ అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడిన వహాబ్ రియాజ్.. "మా జట్టులోని క్రీడాకారిణులంతా ఎంతో నైపుణ్యం ఉన్నవారు. వారు తమను తాము నమ్మాలి. భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో చేసిన తప్పులపై చర్చిస్తాం. వాటిని పునరావృతం చేయకుండా చూసుకుంటాం. ఈ ఆసియా కప్‌లో ట్రోఫీ గెలవడానికి పాకిస్థానే అత్యుత్తమ జట్టు అని నేను ఇప్పటికీ నమ్ముతున్నాను. ఎందుకంటే ఇక్కడి పరిస్థితులు మాకు బాగా అనుకూలిస్తాయి" అని వ్యాఖ్యానించాడు.

కోచ్, కెప్టెన్ మధ్య విభేదాలు

అయితే, జట్టు కూర్పు విషయంలో కోచ్ వహాబ్ రియాజ్‌తో కెప్టెన్ సనా మీర్ పూర్తిగా విభేదించింది. ఆసియా కప్ కోసం ఏకంగా 7 మంది క్రీడాకారిణులను జట్టు నుంచి తొలగించడంపై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. కెప్టెన్ వ్యాఖ్యలపై వహాబ్ రియాజ్ స్పందిస్తూ.. "అది సనా మీర్ వ్యక్తిగత అభిప్రాయం. దానితో నాకు సంబంధం లేదు. మేము భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఈ మార్పులు చేశాం. గతంలో ఆడిన అమ్మాయిలు ఎన్నో ప్రపంచకప్‌లు, ఆసియా కప్‌లు ఆడినా ఫలితాలు రాలేదు. అందుకే కొత్త ముఖాలకు అవకాశం ఇచ్చి, రాబోయే టోర్నమెంట్ల కోసం జట్టును నిర్మించాల్సిన సమయం వచ్చింది" అని స్పష్టం చేశాడు.

జట్టు నుంచి తొలగించిన క్రీడాకారిణులు అస్సలు రాణించడం లేదని, అందుకే కొత్తవారికి అవకాశం ఇవ్వడమే సరైన నిర్ణయమని గట్టిగా సమర్థించుకున్నాడు. ఈ పరిణామాల నేపథ్యంలో సెమీఫైనల్ ఆశలు సజీవంగా ఉండాలంటే పాకిస్థాన్ తమ తదుపరి మ్యాచ్‌లో హాంకాంగ్‌పై తప్పనిసరిగా గెలవాల్సిన క్లిష్ట పరిస్థితి ఏర్పడింది.



సాత్విక్‌చిరాగ్ సంచలనం.. చైనా మాస్టర్స్ టైటిల్ సొంతం

- చైనా మాస్టర్స్ సూపర్ 750 టైటిల్‌ను గెలుచుకున్న సాత్విక్-చిరాగ్
- ఫైనల్‌లో చైనా జోడీపై హోరాహోరీ పోరులో విజయం
- తొలి గేమ్ కోల్పోయినా అద్భుతంగా పుంజుకున్న భారత ద్వయం
- ఈ సీజన్‌లో సాత్విక్-చిరాగ్ జోడీకి ఇది రెండో టైటిల్
- గాయాలతో బాధపడుతున్నా అద్భుత ప్రదర్శన కనబర్చిన భారత జోడీ

డీడీ9 వార్త :

భారత స్టార్ బ్యాడ్మింటన్ ద్వయం సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టి సంచలనం సృష్టించారు. ప్రతిష్ఠాత్మక చైనా మాస్టర్స్ సూపర్ 750 పురుషుల డబుల్స్ టైటిల్‌ను కైవసం చేసుకున్నారు. షెన్‌జెన్‌లోని అరీనాలో ఆదివారం జరిగిన హోరాహోరీ ఫైనల్‌లో చైనా జోడీ హీ జి టింగ్, రెన్ జియాంగ్ యూపై 1121, 2113, 2117 తేడాతో అద్భుత విజయం సాధించారు. గంటా 10 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో భారత జోడీ అద్భుతమైన పోరాట పటిమను ప్రదర్శించింది. తొలి గేమ్‌లో చైనా జోడీ తమ వేగం, తెలివైన షాట్లతో పూర్తి ఆధిపత్యం చెలాయించింది. దీంతో సాత్విక్‌చిరాగ్ 1121 తేడాతో సులభంగా గేమ్‌ను కోల్పోయారు. అయితే, రెండో గేమ్‌లో భారత ద్వయం అద్భుతంగా పుంజుకుంది. తమ అనుభవాన్ని రంగరించి, ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచి 2113తో గేమ్‌ను గెలిచి మ్యాచ్‌ను నిర్ణయాత్మక మూడో గేమ్‌కు తీసుకెళ్లారు. నిర్ణయాత్మక మూడో గేమ్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. తొలుత చైనా జోడీ 40 ఆధిక్యంతో దూకుడుగా ప్రారంభించినా, సాత్విక్‌చిరాగ్ ఏ దశలోనూ పట్టు వదల్లేదు. స్కోరు 1717తో సమమైన కీలక దశలో భారత ద్వయం వరుసగా నాలుగు పాయింట్లు సాధించి 2117తో గేమ్‌తో పాటు మ్యాచ్‌ను, టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఈ సీజన్‌లో సింగపూర్ ఓపెన్ తర్వాత సాత్విక్‌చిరాగ్ జోడీకి ఇది రెండో టైటిల్ కావడం విశేషం. ఇటీవలి టోర్నీలలో నిరాశపరిచినప్పటికీ, ఈ విజయంతో వారు తిరిగి ఫామ్‌లోకి వచ్చారు. భుజం నొప్పితో సాత్విక్, వెన్ను నొప్పితో చిరాగ్ బాధపడుతున్నా... గాయాలను లెక్కచేయకుండా వారు ప్రదర్శించిన పోరాట పటిమ అభిమానులను ఆకట్టుకుంది.



సిరీస్ మధ్యలో ఆటగాళ్ల ఫోన్లు స్వాధీనం.. పాక్ క్రికెట్‌లో ఏం జరుగుతోంది?

- ఇంగ్లండ్ సిరీస్‌లో పాకిస్థాన్ క్రికెటర్ల ఫోన్లను స్వాధీనం చేసుకున్న బోర్డు
- అంతర్గత విచారణలో భాగంగానే ఈ చర్యలు తీసుకున్నట్లు పీసీబీ వర్గాల వెల్లడి
- మూడో టెస్టు ముగిసేంత వరకు ఫోన్లు తమ వద్దే ఉంటాయని తెలిపిన బోర్డు
- ఇప్పటికే వరుస ఓటములతో 7గురు ఆటగాళ్లను, కోచ్‌లను ఇంటికి పంపిన పీసీబీ
- ఈ ఘటనతో పాక్ డ్రెస్సింగ్ రూమ్ వాతావరణంపై తీవ్ర చర్చ

డీడీ9 వార్త :

ఇంగ్లండ్ పర్యటనలో ఘోర పరాజయాలతో సతమతమవుతున్న పాకిస్థాన్ క్రికెట్ జట్టులో మరో తీవ్ర కలకలం రేగింది. జట్టులోని కొంతమంది ఆటగాళ్ల మొబైల్ ఫోన్లను పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) తన కస్టడీలోకి తీసుకుంది. అంతర్గత విచారణలో భాగంగా ఈ చర్య చేపట్టినట్లు మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ఈ పరిణామం పాక్ క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

ప్రస్తుతం ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడు టెస్టుల సిరీస్‌లో భాగంగా లండన్‌లో ఉన్నప్పుడు పీసీబీ అధికారులు ఈ చర్య తీసుకున్నారు. ఈ నెల 9న ప్రారంభమయ్యే మూడో, చివరి టెస్టు ముగిసే వరకు ఈ ఫోన్లు బోర్డు వద్దే ఉంటాయని తెలుస్తోంది. అయితే, ఏయే ఆటగాళ్ల ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు, అసలు విచారణకు దారితీసిన కారణాలు ఏంటి అనే వివరాలను పీసీబీ అత్యంత గోప్యంగా ఉంచింది. సాధారణంగా యాంటీకరప్షన్ విచారణల వంటి అత్యంత తీవ్రమైన సందర్భాల్లో మాత్రమే అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) లేదా ఆయా దేశాల బోర్డులు ఆటగాళ్ల ఫోన్లను స్వాధీనం చేసుకుంటాయి. అయితే, దీనిపై పీసీబీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

ఈ పర్యటనలో పాకిస్థాన్ జట్టు ప్రదర్శన అత్యంత పేలవంగా ఉంది. లీడ్స్‌లో జరిగిన తొలి టెస్టులో ఇన్నింగ్స్ 103 పరుగుల తేడాతో, లార్డ్స్‌లో జరిగిన రెండో టెస్టులో 194 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. ఈ దారుణ ప్రదర్శన నేపథ్యంలో పీసీబీ ఇప్పటికే కఠిన చర్యలు చేపట్టింది. ఇమామ్‌ఉల్‌హక్, మహ్మద్ రిజ్వాన్‌తో సహా ఏడుగురు ఆటగాళ్లను సిరీస్ మధ్యలోనే స్వదేశానికి పంపించేసింది. వారి స్థానంలో సయామ్ అయూబ్ వంటి యువ ఆటగాళ్లకు అవకాశం ఇచ్చింది. అంతేగాక హెడ్ కోచ్ సర్ఫరాజ్ అహ్మద్, బౌలింగ్ కోచ్ ఉమర్ గుల్‌లను కూడా తొలగించి, ఆ బాధ్యతలను వైట్‌బాల్ కోచ్ మైక్ హెస్సన్‌కు అప్పగించింది.

ఇప్పటికే వరుస ఓటములు, ఆటగాళ్లపై వేటుతో సతమతమవుతున్న పాక్ జట్టులో ఈ తాజా పరిణామం మరిన్ని అనుమానాలకు, చర్చలకు తావిస్తోంది. జట్టు యాజమాన్యం తీరు, డ్రెస్సింగ్ రూమ్‌లోని వాతావరణంపై ఈ ఘటన తీవ్ర ప్రభావం చూపుతోంది.



‘ఇరుముడి’సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న ప్రియా భవానీ శంకర్ వరుస అవకాశాలు దక్కించుకుంటూ ఫుల్ ఫామ్‌లో ఉన్నారు. త్వరలోనే ‘డెమోంటే కాలనీ3’ చిత్రంతో ప్రేక్షకులను అలరించబోతున్నారు. ఇదిలా ఉంటే.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పా ల్గొ న్న ప్రియా.. డైరెక్ట్ తమిళ సినిమాల్లో నటీమణులకు ఇచ్చే పాత్రల గురించి చేసిన వ్యాఖ్యలు నెట్టింట చర్చనీయాంశంగా మారాయి. గడిచిన ఐదేళ్లలో వచ్చిన పెద్ద తమిళ సినిమాల్లో కేవలం రెండే రెండు గుర్తుండిపోయే మహిళా పాత్రలు ఉన్నాయని ఆమె చెప్పారు. తమిళ చిత్రాల్లో హీరోయిన్ల ప్రా ధాన్యత తగ్గడం బాధాకరమని అన్నారు. అలా అని మంచి అవకాశాలు వస్తాయని ఇంట్లోనే ఖాళీగా కూర్చుని ఎదు రుచూడలేమని, అందుకే ఉన్న అవకాశాలనే సరిపెట్టుకుం టూ ముందుకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. తనకు ఇండస్ట్రీలో ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకపోవడం వల్ల అవకాశాలు రావడం మరింత కష్టంగా మారిందని ప్రియా వెల్లడించారు.

తన కోసం ఒక సినిమాను లైన్లో పెట్టే కాంటాక్ట్స్ గానీ, మనుషులు గానీ తనకు లేరని అన్నారు. కనీసం డైరెక్టర్ ప్రభు గారికి ఫోన్ చేసి తన దగ్గర ఉన్న లేడీ ఓరియంటెడ్ కథను వినమని చెప్పేంత అవకాశం కూడా తనకు లేదని వివరించారు. ప్ర స్తుతం నయనతార లేడీ ఓరియంటెడ్ సినిమాలు చేస్తోందంటే అది అంత తేలికైన విషయం కాదని చెప్పారు. దాదాపు 15 ఏళ్లకు పైగా హీరోయిన్‌గా ఉంటూ, ఎన్నో వివాదాలను తట్టుకుని నిలబడటాని కి ఆమె ఎంతో ధైర్యం చూపించిందని ప్రశంసించా రు. ఒకప్పుడు హీరోయిన్ ప్రాధాన్యత ఉన్న కథలు బాగా వచ్చేవని, కానీ ఇప్పుడు అలాంటి సినిమాలు చేయడం తగ్గించారని అన్నారు. పెద్ద సినిమాల్లో ప్రా ధాన్యత లేని పాత్రలు ఉన్నప్పుడు దానికి హీరోయిన్లను బాధ్యులను చేయడం సరికాదని ప్రియా భవానీ శంకర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

ప్రాధాన్యత లేని పాత్రలు ఇచ్చి హీరోయిన్లను బ్లేమ్ చేయడం సరికాదు..

ఇరుముడి’సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న ప్రియా భవానీ శంకర్ వరుస అవకాశాలు దక్కించుకుంటూ ఫుల్ ఫామ్‌లో ఉన్నారు. త్వరలోనే ‘డెమోంటే కాలనీ-3’ చిత్రంతో ప్రేక్షకులను అలరించబోతున్నారు. ఇదిలా ఉంటే.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నప్రియా.. డైరెక్ట్ తమిళ సినిమాల్లో నటీమణులకు ఇచ్చే పాత్రల గురించి చేసిన వ్యాఖ్యలు నెట్టింట చర్చనీయాంశంగా మారాయి. గడిచిన ఐదేళ్లలో వచ్చిన పెద్ద తమిళ సినిమాల్లో కేవలం రెండే రెండు గుర్తుండిపోయే మహిళా పాత్రలు ఉన్నాయని ఆమె చెప్పారు. తమిళ చిత్రాల్లో హీరోయిన్ల ప్రాధాన్యత తగ్గడం బాధాకరమని అన్నారు. అలా అని మంచి అవకాశాలు వస్తాయని ఇంట్లోనే ఖాళీగా కూర్చుని ఎదురుచూడలేమని, అందుకే ఉన్న అవకాశాలనే సరిపెట్టుకుంటూ ముందుకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. తనకు ఇండస్ట్రీలో ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకపోవడం వల్ల అవకాశాలు రావడం మరింత కష్టంగా మారిందని ప్రియా వెల్లడించారు.

తన కోసం ఒక సినిమాను లైన్లో పెట్టే కాంటాక్ట్స్ గానీ, మనుషులు గానీ తనకు లేరని అన్నారు. కనీసం డైరెక్టర్ ప్రభు గారికి ఫోన్ చేసి తన దగ్గర ఉన్న లేడీ ఓరియంటెడ్ కథను వినమని చెప్పేంత అవకాశం కూడా తనకు లేదని వివరించారు. ప్రస్తుతం నయనతార లేడీ ఓరియంటెడ్ సినిమాలు చేస్తోందంటే అది అంత తేలికైన విషయం కాదని చెప్పారు. దాదాపు 15 ఏళ్లకు పైగా హీరోయిన్‌గా ఉంటూ, ఎన్నో వివాదాలను తట్టుకుని నిలబడటానికి ఆమె ఎంతో ధైర్యం చూపించిందని ప్రశంసించారు. ఒకప్పుడు హీరోయిన్ ప్రాధాన్యత ఉన్న కథలు బాగా వచ్చేవని, కానీ ఇప్పుడు అలాంటి సినిమాలు చేయడం తగ్గించారని అన్నారు. పెద్ద సినిమాల్లో ప్రాధాన్యత లేని పాత్రలు ఉన్నప్పుడు దానికి హీరోయిన్లను బాధ్యులను చేయడం సరికాదని ప్రియా భవానీ శంకర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



ఆ రెండు బ్లాక్‌బస్టర్ మూవీస్ వదులుకున్నందుకు

ఇప్పటికీ బాధపడుతుంటా



విలక్షణమైన పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ బ్యూటీ అనన్య నాగళ్ల ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ ‘లీసా’. ఓం సాయిరామ్ ఆర్ట్స్, ఐరాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై వెంకట్ దుగ్గిరెడ్డి, రామకృష్ణ ఐల సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీతో జవహర్ పవార్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకు రాని విధంగా రెండు భిన్నమైన జోనర్లను సరికొత్త పద్ధతిలో మేళవించి రూపొందిస్తున్న ఈ సినిమాకు ‘ఎస్సార్ కళ్యాణమండపం’ దర్శకుడు శ్రీధర్ గాదె ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. అంతే కాకుండా.. ఈ సినిమాకు ‘మెలోడీ బ్రహ్మ’ మణిశర్మ సంగీతం అందించడం విశేషం. ఇదిలా ఉంటే.. ఇటీవలే ‘లీసా’ షూటింగ్ విజయవంతంగా పూర్తి కాగా.. సినిమా రిలీజ్‌పై అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ‘మా సినిమా చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. చూసిన రషెస్ అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి, చిత్ర బృందం మొత్తం బెట్‌పుట్ పట్ల ఎంతో నమ్మకంతో ఉంది. ఇది ప్రేక్షకులను తప్పకుండా అలరిస్తుంది. సినిమా మేకింగ్, అనన్య నాగళ్ల అద్భుతమైన నటన ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని నవంబర్ నెలలో సినిమాను ఘనంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం’ అని చెప్పకొచ్చారు.

అదితి ప్రేమకథ పూర్తి!




మలయాళ స్టార్ హీరో సినిమాలో చాన్స్ కొట్టేసిన భాగ్య

యంగ్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే.. ఇటీవల వచ్చిన ‘లెనిన్’ చిత్రంతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ ఒక్క సినిమా విజయంతో అమ్మడి రేంజ్, క్రేజ్ పూర్తిగా మారిపోగా.. వరుస ఆఫర్లు అందుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే భాగ్యశ్రీ మలయాళంలో ఓ బంపర్ అందుకున్నట్లు వార్తలు రాగా.. తాజాగా దీనిపై క్లారిటీ వచ్చింది. మలయాళ స్టార్ హీరో మోహన్‌లాల్ హీరోగా, శ్రీ గోకులం మూవీస్ బ్యానర్‌పై విష్ణు మోహన్ దర్శకత్వంలో ఓ బిగ్ ప్రాజెక్టు రాబోతున్నది. ఈ సినిమాకు ‘ఆపరేషన్ గంగా - ఎ నేషన్స్ ప్రామిస్’ అనే టైటిల్ ఖరారు చేస్తూ అఫీషియల్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. గోకులం గోపాలన్ నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా సాగుతోంది. ఇందులో బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, ఆర్. పార్తీపన్, ఆదిల్ హుస్సేన్ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు మేకర్స్. ఇక ఈ చిత్రంతో భాగ్యశ్రీ బోర్సే మలయాళ ఎంట్రీ ఇవ్వడం విశేషం. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్టులు వైరల్ అవుతుండగా.. ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు.



“సినిమాల్లో మహిళలను కేవలం వస్తువులుగా చూపించడాన్ని నేను అంగీకరించను” అని అంటోంది కథానాయిక కయాదు లోహర్. కొత్తదనం నిండిన కథల్ని ఎంచుకుంటూ దక్షిణాదిలో మంచి క్రేజ్‌ను సంపాదించుకుంటోందీ తార. ఈ ఏడాది ఇప్పటికే ‘ఇదయం మురళి’, ‘ఐమ్ గేమ్’, ‘ఇమ్మోర్టల్’ లాంటి పలు చిత్రాలతో తెరపై మెరిసింది. ఈ నేపథ్యంలోనే ఇటీవల ఓ కార్యక్రమంలో పాల్గొన్న కయాదు.. సినిమాల్లో హీరోయిన్లను చూపించే విధానంపై కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది. “కేవలం సినీప్రియుల దృష్టిని ఆకర్షించడం కోసమే నటీమణులను అసభ్యకరంగా చూపించే చిత్రాలలో నేను భాగం కావాలనుకోవడం లేదు. మహిళలను ఓ అనవసర వస్తువులా చూపించడం నాకు అస్సలు నచ్చదు. కానీ కథకు, పాత్రకు అది అవసరమని నాకు నమ్మకం కలిగితే.. ఓ స్థాయి వరకు దాన్ని నేను అంగీకరిస్తా. అంతేకానీ దృష్టిని ఆకర్షించడం కోసం అలాంటి పనులు చేయడం నాకిష్టం లేదు. అది అప్పడప్పుడు ఇన్‌స్టాలో ట్రెండ్ అవ్వొచ్చు. కానీ ఆ ఆలోచన నాకు ఏమాత్రం సౌకర్యవంతంగా అనిపించదు. అలాంటి సినిమాలను ఎన్నటికీ అంగీకరించను” అని చెప్పకొచ్చింది. ప్రస్తుతం ఆమె ఖాతాలో ‘ది ప్యారడైజ్’, ‘సూర్య 48’ తదితర చిత్రాలున్నాయి.

అలాంటి సినిమాల్ని ఎప్పటికీ అంగీకరించను!



వయసు ముఖ్యం కాదు.. క్యారెక్టర్ డెప్తే కీలకం

నేషనల్ అవార్డ్ విన్నర్ మనోజ్ బాజ్‌పాయ్ ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ సినిమా ‘లాస్ట్ మ్యాన్ ఇన్ టవర్’. దర్శకుడు బెన్ రేఖి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో బోమన్ ఇరానీ, దివ్య దత్తా కీలక పాత్రలో నటించారు. టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటికి చెందిన స్పిరిట్ మీడియా సంస్థ ఈ సినిమాను రిలీజ్ చేస్తోంది. షూటింగ్ పూర్తి చేసుకుని సెప్టెంబర్ 11న థియేటర్స్‌లోకి రాబోతుంది. ఈనేపథ్యంలో.. తాజాగా, ముంబైలోని అంధేరి వెస్ట్ ప్రాంతంలో నిర్వహించిన ప్రమోషన్స్‌లో మనోజ్ పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు. నటన , పాత్రల ఎంపిక గురించి తన అభిప్రాయాలను మీడియాతో పంచుకున్నారు. సినిమాల్లో కొన్ని నిర్దిష్టమైన వయస్సు ఉన్న పాత్రల్లో నటించడం గురించి నటులు పెద్దగా ఆలోచించరని ఆయన స్పష్టం చేశారు. ఒక నటుడిగా తనకు పాత్రలోని లోతులు, విభిన్నమైన షేడ్స్, క్యారెక్టర్ డెప్తే చాలా ముఖ్యమని చెప్పారు.

మానవ నైజం లాగే ప్రతి పాత్రకు ఉల్లిపాయ పొరల మాదిరిగా ఎన్నో విభిన్న కోణాలు ఉంటాయని, వాటిని సరిగ్గా పట్టుకోవడం చాలా కష్టమైన విషయమని అన్నారు. స్క్రిప్ట్ చదివేటప్పడే పాత్ర నేపథ్యం, దానికి ఉన్న ప్రాధాన్యతను బట్టి నటులు ఆలోచించడం ప్రారంభిస్తారని తెలిపారు. అయితే అసలైన నటన షూటింగ్ మొదలయ్యాకే ప్రారంభమవుతుందని మనోజ్ వెల్లడించారు. సెట్‌లో తోటి నటీనటుల ఎనర్జీ, వారు నటించే తీరు, లోకేషన్ అంబియెన్స్ ఆధారంగా సీన్ అక్కడకక్కడే కొత్త మలుపులు తిరుగుతుందని చెప్పారు. ముందుగా ప్లాన్ చేసుకున్న ప్రిపరేషన్ కంటే, షూటింగ్ సమయంలో అనుకోకుండా వచ్చే కొత్త ఐడియాల వైపే నటులు ఎక్కువగా ఆకర్షితులవుతారని అన్నారు. చీకటి గుహలోకి వెళ్తున్నట్లు మొదట్లో కాస్త భయంగా అనిపించినా, ఒకసారి కెమెరా ముందుకు వెళ్లాక ఆ ప్రయాణాన్ని ఎంతో ఆస్వాదిస్తామని వివరించారు.

నందమూరి మోక్షజ్ఞ మూవీ ఖరారు..

దర్శకుడు ఎవరంటే..

ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న నందమూరి అభిమానుల కల నెరవేరింది. బాలకృష్ణ (Balakrishna) తనయుడు నందమూరి మోక్షజ్ఞ తొలి మూవీకి రంగం సిద్ధమైంది. ఈ మేరకు కొత్త సినిమా ప్రకటన వచ్చేసింది.మల్లిడి వశిష్టదర్శకత్వంలోమోక్షజ్ఞ వెండితెరకు పరిచయం కాబోతున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మించనుంది. ఆదివారం మోక్షజ్ఞ పుట్టినరోజు సందర్భంగా ఈ విషయాన్ని చిత్ర బృందం ప్రకటించింది. ‘కూనగుహను వీడింది.సింహంలా అడవిలోకి అడుగు పెట్టింది.హ్యాపీబర్త్‌డే మోక్షజ్ఞ’ అనిమైత్రీ మూవీ మేకర్స్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది.



This newspaper/periodical is published by BATHULA KUMAR RAJA from PLOT 620, ROAD NO. 34, SURVEY OF INDIA AYYAPPA SOCIETY, CHANDA NAIK NAGAR, MADHAPUR, RANGAREDDY, TELANGANA - 500204. on behalf of BATHULA KUMAR RAJA, edited by BATHULA KUMAR RAJA and printed by NAGAVARAM SREENIVAS RAO at GARUDA PRINTERS, at H.NO.2-86/1, PLOT NO 26-SP, SY NO 420, SAGAR HIGH WAY, RAGANNAGUDA VILLEGE, ABDULLAPUR MANDAL, RANGAREDDY, TELANGANA - 502510.